


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలకు..
30 సూత్రాల ఎజెండా
- మంత్రి సత్యకుమార్

4

రైతు బాంధవుడు చంద్రన్న..
రైతు ద్రోహి జగన్
- వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి

6



# సెహభాష్.. ఏపీ పోలీస్!

## ఆలిండియా పోలీస్ డ్యూటీమీట్‌లో అద్భుత ప్రతిభ: రాష్ట్ర పోలీస్ బృందానికి సీఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి (చైతన్యరథం): జార్కండ్‌లో జరిగిన 68వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్ పోలీసు బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. నాలుగు స్వర్ణాలు, ఒక రజతం, రెండు కాంస్య పతకాలు సాధించి ఓవరాల్‌గా రెండో స్థానం సాధించడం విశేషం అని ప్రశంసించారు. ఇదే అంకితభావం, సమర్థత, చక్కటి పనితీరుతో ప్రజలకు సేవ చేయడంలో నిరంతరం విజయం సాధించాలని ఆకాంక్షించారు. 18 రాష్ట్రాల పోలీసులు, 8 పారామిలటరీ విభాగాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి పోలీసు సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొనగా.. పతకాల పట్టికలో ఏపీ పోలీస్ విభాగం రెండో స్థానంలో, టీమ్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ బృందానికి డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా అభినందనలు తెలిపారు. వ్యక్తిగత విభాగంలో ఎవరికీ సాధ్యంకాని విధంగా మూడు స్వర్ణాలు సాధించిన ఎస్ఐ కృష్ణ మూర్తిని డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు.





## రంగంలోకి సీఎం చంద్రబాబు

# మిర్చి రైతుకు ఊరట

- కేంద్రం సత్వర స్పందన
- ఎంఐఎస్ పరిమితి పెంపునకు అంగీకారం
- 25 శాతం నుండి 75 శాతానికి పెంపు
- ఉత్పత్తి వ్యయం, మార్కెట్ ధరల్లో వ్యత్యాసాన్ని సరిదిద్దేందుకు గ్రీన్ సిగ్నల్
- ఎగుమతులు పెంచేందుకు చర్యలు
- అధికారులతో కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ సుదీర్ఘ సమావేశం
- పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

2





## గ్రూప్-2 పరీక్షల వాయిదాకు వినతులు

- న్యాయనిపుణులతో సంప్రదిస్తున్నాం
- అన్ని అవకాశాలు పరిశీలిస్తున్నాం
- మంత్రి లోకేష్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): ఈ నెల 23న జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలంటూ అభ్యర్థుల నుండి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అభ్యర్థుల ఆందోళనను తాను అర్థం చేసుకోగలనన్నారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరుపుతూ, ఈ సమస్య పరిష్కారానికి ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని శుక్రవారం రాత్రి ఎక్స్‌లో మంత్రి లోకేష్ తెలిపారు.

## మన నేతన్నకు భరోసా

- ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య కుదిరిన ఒప్పందం
- ఏపీ, తమిళనాడు మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఎంవోయూ
- ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఎండీలు
- ఇకపై ఆప్కో, కో ఆప్టెక్ట్ షోరూమ్‌ల్లో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాల విక్రయాలు
- పెరిగిన మార్కెట్‌తో ఏపీ చేనేత కార్మికులకు మేలు
- ఉత్పత్తులను ఎప్పటికప్పుడు విక్రయించుకునే అవకాశం

3



## జనం మధ్యలోనే జగన్‌తో చర్చకు సిద్ధం

- పూర్తికాని ప్రాజెక్ట్ జాతికి అంకితమా..
- తిరోగమన సామ్రాట్, అభినవ తుగ్లక్ బిరుదులకు అర్హుడు జగన్
- వెలిగొండలోనే వాస్తవాలు తేలుద్దాం
- జగన్‌కు మంత్రి నిమ్మల సవాల్

4

## జగన్ హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం

- పంచాయతీల నిధులను పక్కదారి పట్టించారు
- కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు ఆర్థికస్వేచ్ఛ
- రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్‌ల గ్రామాలకూ నిధులు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

5

## టమాటా రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- గిట్టుబాటు ధరకు కొనుగోలు
- రైతు బజార్లలో అమ్మకాలు
- ఎంఐఎస్ కింద నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా కొనుగోలు
- ఇతర రాష్ట్రాలకు ఎగుమతి
- అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు

2



## తప్పుల తడకగా భూ రీ సర్వే

- గత ప్రభుత్వంలో అధికారుల నిర్వాకం
- భూమిని తగ్గించి చూపించారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

5



చైతన్యరథం

## రంగంలోకి సీఎం చంద్రబాబు

# మిర్చి రైతుకు ఊరట

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగిపోవడంతో రాష్ట్రంలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర అంశం కేవలం ఒక్క రోజులోనే పరిష్కారమయింది. నష్టాల బాటలో కొనసాగుతున్న మిర్చిరైతుకు భారీ ఊరట లభించింది. రైతులకు గిట్టుబాటు ధర లభించే దిశగా ఒకటి, రెండు రోజుల్లో చర్యలు కూడా మొదలు కానున్నాయి. ఈ మేరకు కేంద్రం చూపించిన సత్వర స్పందనపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్)లో 25 శాతం ఉన్న సీలింగ్‌ను ఎత్తివేసేందుకు కేంద్రం అంగీకరించింది. 75శాతం మేర పంట కొనుగోలుకు అంగీకరించింది. మిర్చి ఉత్పత్తి వ్యయం.. మార్కెట్ ధరకు మధ్య తేడాను సరిదిద్దేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మార్కెట్ ధర-ఉత్పత్తి వ్యయం మధ్య తేడా కేంద్రం భరించనుంది. ఈ ఏడాది మిర్చి ఎగుమతులు తగ్గినందున, వాటిని పెంచేందుకు ఎగుమతిదారులతో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చింది.

### ముందే దృష్టి సారించిన సీఎం చంద్రబాబు

మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదంటూ ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల నియమావళిని తోసిరాజని మరీ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రాద్ధాంతం చేసిన విషయం తెలిసిందే. అయితే అప్పటికి కొన్ని వారాల ముందు నుంచే ఈ విషయంపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. మిర్చి ధరలపై మూడు సార్లు కేంద్రానికి స్వయంగా లేఖలు రాసారు. ఎప్పటికప్పుడు ఏపీకి చెందిన కేంద్ర మంత్రుల్ని, ఎంపీలని కేంద్రం దగ్గరకు పంపించారు. బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మిర్చి ధరల గురించి ప్రస్తావించి కేంద్రం ఆదుకోవాలని కోరారు. అయినప్పటికీ సమస్య పరిష్కారంలో జాప్యం జరుగుతుండటంతో సీఎం చంద్రబాబు తానే రంగంలోకి దిగిపోయారు. మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాసిన చంద్రబాబు.. ఆ మరునాడే ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై.. నేరుగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కార్యాలయానికి వెళ్లిపోయారు. సీఎం చంద్రబాబు వెళ్లిన సమయంలో మధ్యప్రదేశ్‌లో ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ తన కార్యాలయంలో అందుబాటులో లేరు. అయితే సీఎం చంద్రబాబు వచ్చారన్న సమాచారం తెలుసుకున్న ఆయన మంత్రిత్వ శాఖ అధికారులను అప్రమత్తం చేసి చంద్రబాబుతో భేటీ కావాలని ఆదేశాలు జారీ చేశారు. తాను ఎక్కడో వేరే రాష్ట్రంలో ఉన్నా వర్చువల్‌గా చౌహాన్ కూడా ఈ భేటీలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఏపీలో మిర్చి రైతుల పరిస్థితిని సమగ్రంగా వివరించిన చంద్రబాబు.. కేంద్రం ఆదుకోక తప్పదని తేల్చిచెప్పారు. అంతేకాకుండా ఈ వ్యవహారంలో కేంద్రానికి ఉన్న పరిమితులను కూడా చంద్రబాబే గుర్తు చేసి.. వాటిని ఎలా అధిగమించాలన్న దిశగా పలు సలహాలు, సూచనలు చేశారు. మిర్చి రైతులను ఆదుకునేందుకు కేంద్రం ముందు సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదనలు ఉంచారు. మార్కెట్ జోక్యం పథకం కింద 25 శాతం పంట కొనుగోలు సీలింగ్ తొలగించి సాధ్యమైనంత ఎక్కువ పంట కొనుగోలు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐసీఏఆర్ నిర్ణయించిన మిర్చి ధరలు ఏపీ రైతుల సాగు వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఖరారు చేసినట్లు కనిపిస్తోందని... వాటిని సరిదిద్దాలన్నారు. మిర్చి కొనుగోలు వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు ఎలా పంచుకోవాలో ఆలోచన చేయాలన్నారు. మిర్చి ఎగుమతులను స్థిరీకరించడానికి కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు.



- కేంద్రం సత్వర స్పందన
- ఎంఐఎస్ పరిమితి పెంపునకు అంగీకారం
- 25 శాతం నుండి 75 శాతానికి పెంపు
- ఉత్పత్తి వ్యయం, మార్కెట్ ధరల్లో వ్యత్యాసాన్ని సరిదిద్దేందుకు గ్రీన్ సిగ్నల్
- ఎగుమతులు పెంచేందుకు చర్యలు
- అధికారులతో కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ సుదీర్ఘ సమావేశం
- పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

### తక్షణ స్పందన

సీఎం చంద్రబాబు ఆవేదనను, సమస్య తీవ్రతను గుర్తించిన కేంద్రమంత్రి రాత్రికి రాత్రే సమస్య పరిష్కారంపై అధికారులతో చర్చించారు. మరుసటి రోజు శుక్రవారం ఉదయాన్నే ఏపీకి చెందిన కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని పిలిపించి, ఆయన సమక్షంలోనే కేంద్ర వ్యవసాయ, మార్కెంటింగ్ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా కేంద్రం 25శాతం పంట ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేసే పరిమితిని ఏకంగా 75 శాతానికి పెంచారు. అంతేకాకుండా ఈ మేర కొనుగోళ్లను తక్షణమే ప్రారంభించే దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ నుంచి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆ శాఖ అధికారులతో వర్చువల్‌గా మాట్లాడిన చౌహాన్.. కేంద్రం నిర్ణయాలను తెలియజేసి.. ఆ మేరకు చర్యలు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.

### కేంద్రం చర్యలు ప్రారంభించింది: రామ్మోహన్ నాయుడు

ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్రం చర్యలు ప్రారంభించినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అనంతరం మీడియాతో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర మంత్రి చౌహాన్‌ను కోరామని తెలిపారు. మిర్చికి రూ.11,600 కంటే ఎక్కువగానే మద్దతు ధర ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామన్నారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించాం. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడాపరిశీలిస్తామన్నారు. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ధి కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈనెల 7నే ఈ సమస్యను తెర పైకి తీసుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో..మిర్చి సేకరణ, ఎగుమతులను పెంచడానికి,మన రైతులను ప్రపంచమార్కెట్లతో అనుసంధానించే మార్గాలపై చర్చించాం.మన మిర్చి రైతులకు ప్రయోజనం చేకూర్చేలా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్) పరిమితిని పెంచుతామని హామీ ఇచ్చారు. దీనిని ముందుకు తీసుకెళ్లడానికి,కీలకసవాళ్లను అర్థం చేసుకుని పరిష్కరించడానికి ఐసీఏఆర్ అధికారులతో ప్రత్యేకకమిటీని ఏర్పాటు చేయడంపైనా సమావేశంలో చర్చించామని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చి ఉత్పత్తివ్యయాన్ని రాష్ట్రప్రభుత్వం లెక్కిస్తే రూ.11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు.సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టిపెడతామన్నారు.మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్న విషయంపైనే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు.సీఎం చంద్రబాబునాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టంతెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని..గురువారం ఢిల్లీలో లేనప్పటికీ మధ్య ప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడారని తెలిపారు. శుక్రవారం ఢిల్లీ వచ్చినవెంటనే అధికారులతో సమావేశంఏర్పాటు చేసి చర్చించారన్నారు.మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులుతెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ.11,600కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు.మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీఇచ్చారని తెలిపారు.మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కొనుగోలు పరిమితిని ప్రస్తుతం ఉన్న 25శాతం నుంచి 75శాతం వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600లేదా ఉత్పత్తివ్యయం జోడించి రూ.12,000పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంతత్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# టమాటా రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- గిట్టుబాటు ధరకు కొనుగోలు
- రైతు బజార్లలో అమ్మకాలు
- ఎంఐఎస్ కింద నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా కొనుగోలు
- ఇతర రాష్ట్రాలకు ఎగుమతి
- అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): టమాటా రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. టమోటా రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో శుక్రవారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టమాటా రైతులను ఆదుకొనేందుకు తీసుకొనే చర్యల్లో భాగంగా ధర చాలా తక్కువగా పలుకుతున్న అనంతపురం జిల్లా నుండి ప్రభుత్వమే టమాటాను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి(సుమారుగా కిలో రూ.8) రాష్ట్రంలో ఉన్న అన్ని రైతు బజార్లకు సరఫరా చేస్తుందని చెప్పారు. శుక్రవారం సుమారుగా 1000క్వింటాళ్ళ టమాటాను అనంతపురం, కర్నూలు,విజయనగరం, అనకాపల్లి జిల్లాల నుండి సేకరించారన్నారు.వీటిలో విజయనగరం,అనకాపల్లి జిల్లాలనుండి సేకరించిన టమాటాలను విశాఖపట్టణం, రాజమండ్రి రైతబజార్లకు.. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో సేకరించిన టమాటాలను విజయవాడ, గుంటూరు రైతుబజార్లకు తరలించి అమ్మకాలు జరిపారు. తద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. వినియోగదారులకు కూడా టమాటా ధరలు అందుబాటులో ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వ పథకం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం (ఎంఐఎస్)లో భాగంగా నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా రాష్ట్రంలో ఉన్న టమాటాలను అన్ని ఆపరేషనల్ ఖర్చులను వారే భరించే విధంగా సేకరించి, కొరత ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రల్లో విక్రయించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకున్నాము. దీనివల్ల రైతులకు కిలో టమాటా ధర సుమారు రూ.10 నుండి రూ.15 వరకు అందుతుంది. ఇంతే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా ఈ టమాటోలను పంపి మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుని రైతన్నలను ఆదుకోవాలని కలెక్టర్లకు, వ్యవసాయ మార్కెటింగ్ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు ఇచ్చారు.

# మన నేతన్నకు భరోసా

- ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య కుదిరిన ఒప్పందం
- ఏపీ, తమిళనాడు మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఎంవోయూ
- ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఎండీలు
- ఇకపై ఆప్కో, కో ఆప్టెక్ట్ షోరూమ్‌ల్లో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాల విక్రయాలు
- పెరిగిన మార్కెట్‌తో ఏపీ చేనేత కార్మికులకు మేలు
- ఉత్పత్తులను ఎప్పటికప్పుడు విక్రయించుకునే అవకాశం



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఏడాది మొత్తం.. 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో , కో ఆప్టెక్స్ సంస్థలు తమ షోరూమ్‌ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయాలు చేయాలని ఆప్కో , కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించింది.

## కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం

రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం చేసుకుంది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత, జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు.

ఇరు రాష్ట్రాలకు చేనేత సంస్థలు రూ.9.20 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు.

కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కల్, అరబిందో టైక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీసుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో పాటు మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి...

ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్‌కు చెందిన చేనేత వస్త్రాలు.. డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్(బ్లీచ్డ్, డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరణి సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్‌ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరలతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్‌లో రాష్ట్రానికి చెందిన చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీంతో ఉత్పత్తయిన సరకు ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది.

## తమిళనాడు బయ్యర్-సెల్లార్ మీట్‌ను ప్రారంభించిన మంత్రి సవిత

విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్‌ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్‌లో తమిళనాడు ప్రభుత్వం కోఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను,ధరలను మంత్రి సవిత అడిగితెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళిశాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘూశ్వీరి రవికుమార్,ఏపీ చేనేత,జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి,ఇతర అధికారులు,చేనేత సొసైటీలు,పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# టమాటా రైతులకు ఆందోళన వద్దు

- గిట్టుబాటు ధరకు కొనుగోలుకు కూటమి ప్రభుత్వం చర్యలు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి (చైతన్యరథం): టమాటా రైతులు ఆందోళన చెందరాదని, గిట్టుబాటు ధరకు టమాటాలను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టిందని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మార్కెట్లో టమాటా ధరలు తగ్గుతున్న పరిస్థితుల్లో.. రైతుల పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. ఈ మేరకు సరైన గిట్టుబాటు ధర వచ్చేలా తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు , వ్యవసాయశాఖ మార్కెటింగ్ అధికారులతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారన్నారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా రబీలో మొత్తంగా 4303 ఎకరాలలో టమాటా పంటను రైతులు సాగు చేసినట్లు అధికారులు వివరించారన్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి, ములకల చెరువు టమాటా మార్కెట్లు ప్రసిద్ధి చెందిందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా జిల్లాలోని మదనపల్లి మార్కెట్ నుంచి 12 మెట్రిక్ టన్నులు, ములకలచెరువు మార్కెట్ నుంచి 7.50 మెట్రిక్ టన్నుల టమాటాలను మంచి ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి...టిని గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, ఒంగోలు మార్కెట్లకు తరలిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకంలో భాగంగా.. నాఫెడ్ మరియు ఎన్సీసీఎఫ్ ద్వారా టమాటాలను అన్ని ఆపరేషన్ ఖర్చులను వారే భరించే విధంగా కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు.



## మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలకు..

# 30 సూత్రాల ఎజెండా

- వైద్య,ఆరోగ్యశాఖ పనితీరుపై నిరంతర పర్యవేక్షణ
- ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రూపొందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి (చైతన్యరథం): ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలు అందేలా, వైద్య, ఆరోగ్య శాఖపై నిరంతర పర్యవేక్షణకు,శాఖలో పరిపాలనా వ్యవహారాలను పటిష్టం చేసే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ 30అంశాలతో కూడిన ఎజెండాను రూపొందించారు. ఆయా అంశలపై నిర్దిష్ట కాలపరిమితుల మేరకు పనితీరు, ఫలితాలపై సమీక్షలు జరపాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును మంత్రి ఆదేశించారు.

గతేడాది జూన్‌లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఆరోగ్య శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన వివిధ సమీక్షా సమావేశాల్లో ఇచ్చిన ఆదేశాలు, ఆలోచనలు... వైద్య సేవలు,మంత్రిత్వశాఖ పనితీరుపై మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన సమీక్షల్లో వెల్లడైన అంశాల ఆధారంగా ఈ ఎజెండాను రూపొందించారు



### ఎజెండాలోని ప్రధానాంశాలు

1) ఆరోగ్యరంగానికి సంబంధించి స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ పత్రంలోని లక్ష్యాల్ని, మార్గాల్ని ప్రజలకు తెలియజేసి, లక్ష్య సాధనలో సంబంధిత వర్గాలన్నింటినీ భాగస్వాములను చేయడం
2) వాట్సాప్ ద్వారా ప్రజలకందించే వైద్య సేవల్ని గుర్తించి తగు చర్యల్ని చేపట్టడం
3) ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు త్వరిత గతిన నిర్ణయాల్ని తీసుకునేందుకు అవసరమైన పాలనా వికేంద్రీకరణ
4) వైద్య సేవల్లో కృత్రిమ మేథ(ఏఐ) పూర్తి వినియోగ అవకాశాల్ని గుర్తించి ఆ మేరకు చర్యల్ని చేపట్టడం
5) డిజిటల్ వైద్య సేవల్ని విస్తృతం చేయడం
6) వైద్యులు, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు
7) వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వ సాయాన్ని రాబట్టడం
8) వివిధ విభాగాధిపతులు, వైద్యులు, అధికారుల పనితీరును నిష్పక్షపాతంగా ఫలితాల ప్రాతిపదికన మదింపు చేయడం
9) వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం కోసం పటిష్ట చర్యలు, పర్యవేక్షణ
10) అవినీతిని అరికట్టడానికి పటిష్ట చర్యలు
11) పథకాల అమలు, పనితీరుపై విభాగాధిపతులు, వివిధ పథకాల నోడల్ అధికారులు నెలవారీ నివేదికల్ని అందించడం-వాటిని సమీక్షించడం
12) ప్రజల్లో సరైన శుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను పెంచడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం
13) రాష్ట్రం, దేశ విదేశాల్లో ఆరోగ్య సేవల తీరును మదింపు చేసి సేవల నాణ్యత, తీరు పెంచడానికి మంత్రిత్వ శాఖకు సలహాలిచ్చేందుకు వైద్య, ఆరోగ్య రంగ నిష్ణాతులతో సలహా/సంప్రదింపుల కమిటీ ఏర్పాటు
14) ఆగస్టు నెలలో విడుదల చేసిన 30-సూత్రాల ప్రణాళిక మేరకు ప్రభుత్వాసుపత్రుల్లో ప్రగతిని నిరంతరం సమీక్షించడం
15) అన్ని(175) అసెంబ్లీ నియోజక వర్గాల్లో స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు, హైబ్రిడ్ విధానంలో రూ.25 లక్షల బీమాను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా త్వరలో ప్రవేశపెట్టడం, పిపిపి విధానంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణ దిశగా వేగవంతమైన చర్యల్ని చేపట్టడం

ఈ ఎజెండా అమలుపై వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నెలవారీ సమీక్షలు నిర్వహిస్తారు

# స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర మన లక్ష్యం



- అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి
- గ్రామాల్లో అభివృద్ధితో పాటు పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత
- భూ రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి డోలా

కొండపి (చైతన్యరథం): స్వర్ణాంధ్ర విజన్ -2047, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ రెవిన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, వెలుగు, డ్వామా, ఇంజనీరింగ్ అధికారులతో శుక్రవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకొని అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా, జీరో పేదరికం, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొని వాటికి అనుగుణంగా పనిచేయాలి. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కరెంట్ పోల్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని మంత్రి డోలా ఆదేశించారు.

### పకడ్బందీగా రీ సర్వే

అనంతరం రెవిన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.....భూ రీ సర్వేను అత్యంత పగడ్బందీగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ అక్రమాలు గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల కోసం అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించే అంశంలో రైతులు, కలెక్టర్‌తో సంప్రదించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కేటాయింపులు జరపాలని సూచించారు. గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# జనం మధ్యలోనే జగన్‌తో చర్చకు సిద్ధం

- పూర్తికాని ప్రాజెక్ట్ జాతికి అంకితమా..
- తిరోగమన సామ్రాట్, అభినవ తుగ్లక్ బిరుదులకు అర్హుడు జగన్
- వెలిగొండలోనే వాస్తవాలు తేలుద్దాం
- జగన్‌కు మంత్రి రామానాయుడు సవాల్



పాలకొల్లు (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టుపై వాస్తవాలు ఎవరివో, వక్రీకరణలు ఎవరివో ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని... జగన్ వస్తే జనం మధ్యలోనే చర్చకు సిద్ధమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సవాల్ విసిరారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రూ.3కోట్లతో చేపట్టిన నరసాపురం ప్రధాన కాలవపై వంతెన అప్రోచ్ పనులు, తాగునీటి సరఫరా పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెలుగొండ ప్రాజెక్టుపై మాట్లాడారు. అబద్ధానికి హద్దులు, సరిహద్దులు ఉండవని, ఏదైనా మాట్లాడొచ్చు.. ఎలా అయినా మాట్లాడొచ్చన్నారు.అయితే అబద్ధాలు చెప్పే వాడికి అపార జ్ఞాపకశక్తి ఉండాలి.. లేకపోతే వేర్వేరు సందర్భాల్లో వేర్వేరుగా మాట్లాడి దొరికిపోతుంటారు. ఇలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడ్డదిడ్డంగా అబద్ధాలు ఆడి ప్రతిసారి ప్రజల ముందు చులకన అయి అడ్డంగా దొరికి పోతున్నారన్నారని మంత్రి నిమ్మల చురకలు అంటించారు.

### దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్లుగా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ మంత్రిగా మూడుసార్లు క్షేత్రస్థాయిలో సందర్శించి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నట్లు చెప్పారు. ఆయకట్టు పరిధిలోని రైతులతో మాట్లాడడమే కాకుండా అధికారులతో పలు దఫాలుగా చర్చించామన్నారు.

వాస్తవ పరిస్థితులు, గణాంకాలు ఆధారంగానే వెలుగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడానని, గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు వెలుగొండ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి గురించి వివరిస్తే అబద్ధాలకు అర్ధసత్యాలకు వేదికైన సాక్షి పత్రికలో నిమ్మల వక్రీకరణలు అంటూ నిందారోపణలు చేయడం దొంగే.. దొంగ దొంగ..అని అరిచినట్లుగా ఉందన్నారు.

వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానట్లుగా ఆ దిక్కుమాలిన రాతల్లోనే ఒప్పుకుంటున్నారు. మరి అలాంటప్పుడు వెలిగొండ ప్రాజెక్టుని జగన్ జాతికి ఎలా అంకితమిచ్చాడని మంత్రి నిమ్మల ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడైనా పూర్తిగాని ప్రాజెక్టులను ఎవరైనా ప్రారంభిస్తారా? అది ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని మంత్రి రామానాయుడు ఎద్దేవా చేశారు. లేనివి ఉన్నట్లు.. ఉన్నవి లేనట్లు అబద్ధాలు చెప్పడంలో జగన్ అంత ఘనాపాటి మరెవ్వరూ లేరన్నారు. ప్రపంచంలో ఇప్పటివరకు ప్రగతిలో పురోగతి పాలన చూసాం తప్పితే.. రివర్స్ పాలన అంటే తిరోగమన పాలన ఒక్క జగన్ హయాంలోనే చూసామన్నారు. ఈ రకంగా జగన్‌కు తిరోగమన సామ్రాట్‌గా, అభినవ తుగ్లక్‌గా బిరుదులు ఇవ్వచ్చని మంత్రి రామానాయుడు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

వెలిగొండకు సంబంధించి మొన్నటి వరకు ప్రాజెక్టు మొత్తం పూర్తయింది, జాతికి అంకితం చేసామని చెప్పుకొచ్చారనీ, ఇప్పుడు ప్రాజెక్టు మొత్తం కాదు రెండు సొరంగాలు పూర్తి చేసామని కొత్త అబద్ధాలు చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రజలను ఏ మార్చడం మానుకోవాలన్నారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన వ్యక్తి, ప్రపంచంలో ఎవరినైనా వంచించడానికి వెనుకాడడని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి, ఆ ప్రాజెక్టు పరిధిలోనే వాస్తవాలు తేల్చేందుకు చర్చకు రావాలని జగన్‌కు మంత్రి రామానాయుడు సవాల్ విసిరారు.

చైతన్యరథం

# తప్పుల తడకగా భూ రీ సర్వే

- గత ప్రభుత్వంలో అధికారుల నిర్వాకం
- భూమిని ఉన్నదాని కన్నా తగ్గించి చూపించారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే తప్పుల తడకగా జరిగిందని చిత్తూరు జిల్లా కమ్మపల్లి గ్రామానికి చెందిన పి.మదుసూధన్ తెలిపారు. .. తమ భూమి ఉండాల్సిన దాని కన్నా తక్కువగా నమోదైందని తప్పును సరిచేసి తమ భూమి తమకు ఉండేలా చూడాలని కోరారు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలపై అధికారులకు ఫోన్లుచేసి పరిష్క రించాలని సూచించారు.

– తమ భూమికి అక్రమ డాక్యుమెంట్లు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన కె.అబ్దుల్ మునాఫ్ వినతిపత్రం ఇచ్చారు.

– 2001లో డీఎస్సీ ద్వారా ఎంపికై ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న తమను డీఎంహెచ్‌వో నుంచి ఏపీవీపీకి తమను బదిలీ చేయడంతో తమ కంటే వెనుక వచ్చిన జూనియర్లను డీఎంహెచ్‌వోలో రెగ్యులర్ చేశారు. తమను మాత్రం కాంట్రాక్ట్ ఉద్యోగులుగానే కొనసాగిస్తున్నారని, తమ సమస్యను పరిష్కరించాలని అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

– నంద్యాల మున్సిపాలిటీలో గతంలో తాను చేసిన పనులకు ఇంకా డబ్బులు రాక తాను ఇబ్బంది పడుతున్నానని నంద్యాల జిల్లా నంద్యాల మండలం అయ్యలూరు మెట్టకు చెందిన బి.వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. దయచేసి తనకు రావాల్సిన బిల్లులు ఇప్పించా లని విజ్ఞప్తి చేశాడు.

– తమ ఊరి నుంచి బండి ఆత్మకూరుకు రహదారి లేదని.. రహదారి నిర్మించి ప్రజల సమస్యను పరిష్కరించాలని నంద్యాల జిల్లా గడివేముల మండలం తిరుపాడు గ్రామానికి చెందిన చింతకాయల గిరిబాబు వినతిపత్రం ఇచ్చారు.

– తమ పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని తమ పేరుపై ఆన్‌లైన్ చేయమని ఎన్ని సార్లు అధికారులకు అర్జీలు పెట్టుకున్న పట్టించుకోవడం లేదని ప్రకాశం జిల్లా ముండ్ల మూరుకు చెందిన బోడపాటి చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశాడు. దయచేసి తమ స్వాధీనంలో ఉన్న భూమిని ఆన్‌లైన్ చేయాలని విన్నవించారు.

– గుంటూరు జిల్లా దొర్లవారిపాలెం గ్రామస్తుల నుంచి దాదాపు 154 మంది ఉడా పర్మిషన్ ఉన్న ప్లాట్లను గతంలో కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని.. ఇది జరిగి 30 ఏళ్ల తరువాత ఆ స్థలాలను నిషేధిత జాబితాలో చేర్చారని గ్రామస్తులు తెలిపారు. తాము ప్లాట్లు కొనుగోలు చేసినప్పుడు నిషేధిత జాబితాలో లేని స్థలం నేడు నిషేధిత జాబితాలో చేర్చడంతో ఇబ్బంది పడుతున్నామని.. నిషేధిత జాబితా నుంచి తమ ప్లాట్లను తొలగిం చాలని విజ్ఞప్తి చేశారు.

– తమ భూమిని ఎటువంటి సంబంధం లేని వ్యక్తుల పేర్లపైకి అక్రమంగా ఎక్కిం చారని పశ్చిమగోదావరి ఆచంటకు చెందిన తమ్మినీడి విజమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని వేడుకుంది.

– తమకు ఎన్‌ఆర్‌జీఈఎఫ్, డీబీఎఫ్‌కు సంబంధించి చేసిన పనుల డబ్బులు రూ.36 లక్షలు రావాలని..త్వరగా వచ్చేలా చూడాలని నంద్యాల జిల్లా ప్యాపిలి మండ లానికి చెందిన గండికోట రామసుబ్బయ్య అభ్యర్థించారు.

– తాము కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూమిని తమకు తెలియకుండా ఆన్‌లైన్ చేసుకుని ఆక్రమణదారులు ప్రభుత్వ లబ్ధి పొందుతున్నారని..దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కడప జిల్లా వీరనాయినిపల్లె మండలానికి చెందిన నడిపి సుబ్బిరెడ్డి అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.





# జగన్ హయాంలో పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం

- పంచాయతీల నిధులను పక్కదారి పట్టించారు
- కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు ఆర్థికస్వేచ్ఛ
- రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్‌ల గ్రామాలకూ నిధులు
- పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో పంచాయితీరాజ్ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశాడని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలం, వైదెన గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. వైదన గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించబోయే ముస్లిం కళ్యాణ మండపానికి ఆయన శంకుస్థాపన చేశారు. అదే విధంగా రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలను గొట్టిపాటి ప్రారంభించారు. కొందరు దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి గొట్టిపాటి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. శంకుస్థాపన చేసిన ముస్లిం కళ్యాణ మండపాన్ని నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన హాస్టళ్ల నిర్వహణ విషయంలో వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభించిందని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతమాగలూరులో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్న హాస్టల్‌లో వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో పాముకాటు వలన ఒక విద్యార్థి మృతి చెందాడని గుర్తు చేశారు. అక్కడ రూ.50 లక్షలతో కొత్త హాస్టల్ భవనాన్ని నిర్మించామని తెలిపారు. స్థానికంగా కూడా రూ.50 లక్షలతో మంచి హాస్టల్ భవనాన్ని నిర్మిస్తామని చెప్పిన మంత్రి గొట్టిపాటి, ఆ హాస్టల్ లో విద్యార్థులను చేర్పించే బాధ్యత గ్రామస్తులు తీసుకోవాలని తెలిపారు.

### జాతిపిత గాంధీజీ ఆశయాలకు వ్యతిరేకంగా....

దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ ఆశయాలకు విరుద్ధంగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి విషయంలో నిరంకుశంగా వ్యవహరించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి., గ్రామాల అభివృద్ధి నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేస్తోందని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా వైసీపీ సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకూ ఎలాంటి వివక్ష లేకుండా నిధులను విడుదల చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 13,326 గ్రామ పంచాయితీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ.998 కోట్ల నిధులు విడుదల చేసిందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవస్థలను గౌరవించే వ్యక్తి అని.., ఎన్నికల సమయంలోనే తాము రాజకీయం చేస్తామని., మిగిలిన సమయంలో రాష్ట్ర అభివృద్ధి గురించే ఆలోచిస్తామని గొట్టిపాటి స్పష్టం చేశారు. సీఎంగా పదవి అనుభవించిన జగన్ భద్రత విషయంలో అనవసర రాద్ధాంతం చేయడం సిగ్గు చేటన్నారు. చిత్తూరు జిల్లాలోనే చంద్రబాబు నాయుడుపై రాళ్ల దాడి చేయించిన ఘన చరిత్ర జగన్‌కు ఉందని తెలిపారు. తాము అటువంటి నీతిమాలిన రాజకీయాలు చేయడం లేదని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అటువంటి వాటికి కూటమి ప్రభుత్వం దూరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తాము ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

చైతన్యరథం

## రైతు బాంధవుడు చంద్రన్న...

# రైతు ద్రోహి జగనన్న

- అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం
- చేసిన మంచిని చూసి ఓర్వలేకే అబద్ధాలు
- గత ఐదేళ్లలో వ్యవసాయాన్ని అటకెక్కించారు
- రైతులను దోపిడీ చేసి నేడు కల్లబొల్లి కబుర్లు
- ధాన్యం బకాయిలు చెల్లించకుండా మోసం
- వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): రైతు బాంధవుడు చంద్రన్న అయితే.. రైతుద్రోహి జగన న్న అని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్, తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్ర వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు గెలిస్తేనే వ్యవసాయం బతుకుతుందని, సమాజం అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు భావించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే వారికి మేలు చేకూరేలా పాలన సాగిస్తున్నారు. రైతు ద్రోహి జగన్‌రెడ్డి అని బల్ల గుద్ది చెప్పొచ్చు. కొత్త ముసుగు వేసుకుని రైతులపై ప్రేమ, అభిమానం, దయ అంటూ కొత్త నాటకానికి తెరలేపాడు. కూటమి ప్రభుత్వం రైతులకేమీ చేయలేదని నమ్మించే ప్రయత్నానికి నాంది పలికాడు. చంద్రబాబు ప్రభుత్వం కౌలు రైతు లకు రూ.3,826 కోట్లు పంట రుణాలు మంజూరు చేసి లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చింది. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ధాన్యం రైతులకు మేలు చేకూరేలా 5,21,000 మంది రైతుల నుంచి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసింది. రూ.7,508 కోట్లను రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. వైసీపీ ప్రభుత్వం కౌలు రైతు చట్టాన్ని రద్దు చేసి 2019, సెప్టెంబర్ 23న జీఓ 410 పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. భూమి యజమానులు కౌలు ఒప్పంద పత్రాలను జారీ చేయకపోవడం వల్ల లక్షలాది మంది కౌలు రైతులు నష్టపోయారు. చంద్రన్న హయాంలో దాదాపు 9 లక్షల మంది కౌలు రైతులకు మేలు జరిగింది. జగన్ ప్రభుత్వం కౌలు రైతులను 3 లక్షల మందికి కుదించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందంటే ఆయన పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 37 కేంద్రాలలో 44 వేల మంది రైతుల నుంచి 20 లక్షల టన్నులు, ఏడాదికి రూ.1500 కోట్ల పత్తిని కొనుగోలు చేసి చంద్రబాబు ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. రాష్ట్రంలో మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందులను చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి రైతులు వెతలు తీర్చారు. టమోటా ధరల పతనం నేపథ్యంలో రైతులు నష్టపోకుండా నేరుగా రైతుల నుంచి టమో టాలు సేకరించి రైతు బజార్లో అమ్మాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వరద విపత్తు సమయంలో ప్రజలను ఆదుకునేందుకు ఆపన్న హస్తంగా చంద్రన్న రూ.608 కోట్లతో నిధులు మంజూరు చేశారు. నేడు జగన్ రైతుల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నాడు. రైతులను మోసం చేసే కార్యక్రమం చేపట్టాడు. 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పరుగులు పెట్టాయి. ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు రూ.1373 కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అరకొరగా కేవలం రూ. 642 కోట్లు మాత్రమే ఖర్చు చేసినా పనులు పూర్తి కాలేదు. గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా ఏటా సముద్ర పాలవుతున్న 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టేలా చంద్ర బాబు కార్యాచరణ సిద్ధం చేశారు. రూ.80 వేల కోట్లతో మూడు దశల్లో ఈ ప్రాజెక్ట్‌ను మూడేళ్ల లో నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు కేంద్రం నుంచి తీసుకొచ్చేలా జాగ్రత్తలు చేపట్టారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ ఏడాది మే, జూన్ నెలల్లోగా రూ.20 వేలు ఇవ్వబోతున్నామని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు.

రైతు ద్రోహి జగన్‌రెడ్డి కొత్త ముసుగు వేసుకుని రైతుల పట్ల ప్రేమ, అభిమానం, దయ తనకున్నాయని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నాడు. చంద్రబాబు వ్యవసాయం, రైతులు అన్నా బాధ్యత ఉన్న వ్యక్తి. రైతును రాజుగా చూడాలని సంకల్పం ఉన్న నాయ కుడు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బీజేపీ నాయకులు అందరూ కలిసి నేడు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పొలం దగ్గర నుంచి అంతర్జాతీయ పంటల వరకు అందరూ జోక్యం చేసుకుని రైతుకు అండగా నిలిచారు. మంచి సంకల్పం ఉన్న ప్రభుత్వం పై నేడు జగన్ బాధ్యత లేకుండా దుష్ప్రచారాలు చేస్తు న్నాడు.తన గ్యాంగ్‌తో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయి స్తూ బజారున పడ్డారు. జగన్‌రెడ్డి అండ్ కో బ్యాచ్ విధ్వంసం వైపు అడు గులు వేస్తోంది. నేడు వ్యవసా యాన్ని నిలబెట్టాలని కూటమి ప్రభుత్వం తాపత్రయ పడుతూ ముందుకు సాగుతోంది. రైతు గెలిస్తేనే వ్యవ సాయం బతుకుతుందని, సమాజం అభివృద్ధి చెందు తుందనే ఉద్దేశంతో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే చేసిన మంచి పనులు ప్రజలు చూస్తున్నారని తెలిపారు.

### సమాజానికి చీడపురులా జగన్‌రెడ్డి బృందం

జగన్‌రెడ్డి తానేదో రైతుల కష్టాలు చూసి చలించి పోయినట్లు మాట్లాడుతున్నాడు.గత ఐదేళ్లుగా పరదాల మాటున దాక్కుని ఏ ఒక్క రోజు కూడా రైతుల సమస్యలపై స్పందించిన దాఖలాలు లేవు. నేడు రైతుల వద్దకు వచ్చి వారు కష్టాలు పడుతున్నట్లుగా మాట్లాడు తున్నాడు. వారిని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. 2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయం, రైతులపై వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు చాలా జుగు ప్సాకరం. వ్యవసాయ రంగాన్ని దివాళా తీయించారు. రైతులకు ఉపయోగపడే పథకాలు అటకెక్కించాడు. ఆర్బీకే కేంద్రాలంటూ భక్షక కేంద్రాలను సృష్టించి రైతులు పండించిన పంటను దోచుకున్నారు. దోపిడీదారులను నియమించుకుని దోచు కున్న దాంట్లో తాడేపల్లి ప్యాలెస్‌కు కమీషన్లు వచ్చేలా చేసుకున్నారు. ధాన్యం కొనుగోలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. 84,724 మంది రైతులకు ఇవ్వాల్సిన రూ.1674 కోట్లను ఎగ్గొట్టాడు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక వారి ఆర్థిక ఇబ్బందులను గ్రహించి వారికి అండగా నిలుస్తూ జగన్ పెట్టిపోయిన రూ.1674 కోట్ల బకాయిలను చెల్లించారు. వైసీపీ హయాంలో జగన్ ల్యాండ్, శాండ్, వైన్, మైన్స్ అంతా దోచుకున్నారు. మళ్లీ దోచుకోవడానికి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు. అడవి దొంగ వీరప్పన్ అయితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అతని సోదరుడిగా మారి అడవినే సృష్టించుకున్నాడు. వీరప్పన్ అడవిలోని గంధపు చెక్కలు, ఏనుగు దంతాలు దోచుకుం టే.. అభినవ వీరప్పన్ పెద్దిరెడ్డి అడవినే దోచుకున్నాడు. సమాజానికి చీడపీడలా మారిన జగన్ బృందం ఆ చీడను చంద్రబాబు వదిలిస్తున్నాడు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురద జల్లాలనే ప్రయత్నం చేయకండి.. దుర్మార్గపు విమర్శలు మాని దుష్ప్రచారాలు కట్టిపెట్టాలని హితవుపలికారు. ఐదేళ్ల పాటు జగన్ పాలనలో జగన్‌ను ధన పిశాచి ఆవరించి ఉంది. రాష్ట్రానికి తీరని ద్రోహం, అన్యాయం చేశారు. వ్యవసాయ శాఖకే తాళాలు వేశారు. ప్రాజెక్టులను పూర్తిగా అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం సాగునీటి రంగానికి పెద్దపీట వేసింది. రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి ఏటా 3వేల కోట్ల టీఎంసీలకు పైగా సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను కృష్ణాకు తరలించి కృష్ణా నుంచి బనకచర్ల, బనకచర్ల నుంచి పెన్నాకు తరలించి హంద్రీనీవా,గాలేరు నగరి, తెలుగుగంగ, కేసీ కెనాల్ పరివాహక ప్రాంతాలకు కూడా ప్రతి ఎకరాకు నీరు అందించాలనే ఆలోచన చంద్రబాబుదని వివరించారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం



- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించాలి
- ఏపీ టీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ

గుంటూరు(చైతన్యరథం): గుంటూరు తూర్పునియోజకవర్గం ఉర్దూ ఉన్నత పాఠశాల లో శుక్రవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఎనిమిది నెలల కూటమిపాలనలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, ఉపాధ్యాయులు సమస్యలను చెప్పడానికే భయపడే పరిస్థితులు ఉన్నాయని, ప్రస్తుతం ప్రజాస్వామ్య వాతావర ణం నెలకొందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని పిలు పునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సన్నిహితుడైన రాజేంద్రప్రసాద్ ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. ఉపాధ్యాయులు, ప్రైవేటు టీచర్లు, ఇతర ఉద్యోగుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జగన్‌రెడ్డి పాలన లో వ్యవస్థలు నాశనమైన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గ పరిశీలకులు రాఘవేంద్ర, అఖిల భారత ఓబీసీ సంఘం చైర్మన్ అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### వాసవీ క్లాత్ మార్కెట్‌లో ప్రచారం

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భం గా గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని వాసవీ క్లాత్ మార్కెట్, వైష్ణవి క్లాత్ మార్కెట్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ పర్యాటకా భివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఆయన వెంట అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, తూర్పు నియోజకవర్గ అబ్జర్వర్ గంజం రాఘవేంద్ర తదితరులు ఉన్నారు. వాసవీ క్లాత్ మార్కెట్ అసోసియేషన్, వైష్ణవి క్లాత్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు పెద్దఎత్తున హాజరై ఆలపాటికి మద్దతు ప్రకటించారు.

## రోడ్ల పనులపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్ష



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలోని ఆర్ అండ్ బీ మంత్రి కార్యాలయంలో ఎన్‌డీబీ, ఎండీబీ రోడ్ల పనుల పురోగతిపై శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు,మౌలిక సదుపాయా లశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎన్‌డీబీ రోడ్ల పురోగతిపై అడిగి తెలుసుకున్నా రు. నాబార్డు పథకం కింద మంజూరు కావాల్సిన రోడ్ల పనుల వివరాలపై చర్చించారు. అదే సమయంలో గుం తల రహిత రోడ్ల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. దాదాపు 90 శాతం మేరకు రోడ్ల మరమ్మ తుల పనులు పూర్తయ్యాయని, ఈ నెలాఖరుకు 100 శాతం మరమ్మతులు పూర్తి కానున్న ట్లు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ఆర్ అండ్ బీ ఈఎన్‌సీ నయీ ముల్లా, ఎన్‌డీబీ డీసీఈ నిర్మలా, ఎండీఆర్ సీఈ వివేకానందరెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్త లక్ష్యం

- గ్రామోద్యోగ మహావిద్యాలయంతో అవగాహన
- 26 జిల్లాలలో ఖాదీ క్రాఫ్ట్స్ స్టోర్స్ ఏర్పాటు
- ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కె.కె.చౌదరి



మంగళగిరి(చైతన్యరథం): ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు చేయాలనే చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు పనిచేస్తుందని సంస్థ చైర్మన్ కె.కె.చౌదరి తెలిపారు. మంగళ గిరి ఎర్రబాలెంలో శుక్రవారం బోర్డు సమా వేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర -2047 విజన్‌లో భాగంగా ప్రతి కుటుంబానికి - ఒక పారిశ్రామికవేత్త తయారుచేయాలనే లక్ష్యా నికి అనుగుణంగా ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు నుంచి సీబీఎన్ విజన్ గ్రూప్స్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులకు ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రూప్స్‌లో చేరిన ప్రతిఒక్కరినీ పారిశ్రామికవేత్తగా తయారుచేసేలా ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు పనిచేయాలని తీర్మానించారు. అలాగే ఖాదీ బోర్డు ద్వారా ప్రధానమంత్రి ఉపాధి కల్పన నుంచి ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా తయారు చేస్తున్న వస్తువులను మొదటి విడత గా 26 జిల్లాలలో ఖాదీ క్రాఫ్ట్స్ స్టోర్స్ ఏర్పాటు చేసి విక్రయించాలని తీర్మానించారు.

# రాష్ట్రాభివృద్ధికి కూటమి అభ్యర్థిని గెలిపించుకుందాం

- ఐదేళ్ల జగన్ పాలనలో అరాచకం రాజ్యమేలింది
- అభివృద్ధిని గాలికొదిలి అప్పులమయం చేశారు
- రాజధాని, పోలవరం సహా పరిశ్రమలను తరిమేశారు
- ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసి ఇప్పుడు ప్రభుత్వంపై కుట్రలు
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మంత్రి కొల్లు రవీంద్ర



గుడివాడ(చైతన్యరథం): రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే కూటమి అభ్యర్థి గెలుపు అత్యవసరమని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గుడివాడ నారాయణ కాలేజీలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. బోధన సిబ్బందితో సమావేశమై ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పడుతున్న తపన, శ్రమను గుర్తించాలన్నారు. 2014లో విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృత నిశ్చయంతో పనిచేశా రు. పోలవరం, అమరావతి పనుల్ని శరవేగంగా పరుగులు పెట్టించారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలతో పాటు రాష్ట్ర ఆదాయం పెంచుకోవాలనే లక్ష్యంతో పెట్టుబడులను ఆకర్షించారు. వందలాది పరిశ్రమలు తెచ్చి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారు. జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే పరిశ్రమలను, పెట్టుబడిదారులను తరిమే శారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించి బ్యారేజీగా మార్చే కుట్ర చేశారు. అమరా వతిపై కుల ముద్ర వేసి నాశనం చేయాలనుకున్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాష్ట్ర ప్రజలను విడదీశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని ధ్వజమెత్తారు. ప్రశ్నిం చిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు. అధికారులను అడ్డం పెట్టుకుని చంద్రబాబును అరెస్టు చేయించి మళ్లీ గెలవాలని కుట్రలు చేశారు. కానీ ప్రజలు జగన్‌రెడ్డి అరాచకా లను గుర్తించి దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 93 శాతం సీట్లలో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి అండగా నిలిచారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవ డమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి పనిచేస్తోంది. అందుకే రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ మిర్చి యార్డుకు వెళ్లి రాద్ధాంతం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,800 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటించాం. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కొత్త టీచర్లను అందుబాటులో ఉంచుతాం. ఉద్యోగ సం ఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు కూటమి అభ్యర్థికి అండగా నిలుస్తున్నారు. చట్ట సభలను చుట్ట బండలు చేసిన దుర్మార్గపు పాలన నుంచి గౌరవ ప్రదమైన సభగా మార్చే బాధ్యత గ్రాడ్యుయేట్లపైనే ఉంది. రాజేంద్రప్రసాద్ గెలుపు రాష్ట్రాభివృద్ధికి దోహ దం చేస్తుంది. రాజకీయంగా అత్యంత ఘనమైన చరిత్ర కలిగిన కృష్ణా జిల్లాను గత ఐదేళ్ల పాటు నాశనం చేశారు. అన్ని నియోజకవర్గాల్లో అవినీతిమయం చేశారు. క్యాసి నోలు, క్యాబరేలతో మహనీయులు పుట్టిన ప్రాంతాన్ని మసకబారేలా చేశారు. ప్రజాశీ ర్వాదంతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. రూ.200 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు నిర్మించాం. గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. గృహ నిర్మాణ పథకాన్ని కూడా త్వరలోనే పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నాం. మచిలీపట్నం పోర్టు పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నాం. మచిలీ పట్నం-గుడివాడ రోడ్డును విస్తరిస్తున్నామని తెలిపారు.

### పోలీసులను బెదిరించడం అరాచకానికి నిదర్శనం

దళితుడిని కిడ్నాప్ చేసి బెదిరించిన కేసులో అరెస్టు అయిన వంశీని పరామర్శిం చడానికి జగన్‌రెడ్డి వెళ్లడం సిగ్గుచేటు. పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతానని చెప్ప డానికి ఆయన సిగ్గుపడాలి. 151 సీట్లు ఉన్నాయని విర్రవీగిన జగన్‌రెడ్డిని ప్రజలు గుడ్డలూడదీసి 11 సీట్లకు పరిమితం చేశారు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా అసెంబ్లీకి రాకుండా పారిపోతున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నా మేం ప్రజలకు జవాబుదారీగా ఉన్నాం. మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా అసెంబ్లీకి రావాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు, మచిలీపట్నం పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్, జనసేన మచిలీపట్నం ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వాలకు చిహ్నంగా 'లేపాక్షి'

- సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపట్టేలా షో రూమ్‌ల నిర్మాణాలు
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని షో రూమ్‌ల ఆధునికీకరణ
- ఎస్పీఏవీతో ఏపీహెచ్డీసీ ఒప్పందం
- మంత్రి సవిత సమక్షంలో ఎంవోయూపై సంతకాలు



అమరావతి(చైతన్యరథం): తెలుగుదనం, సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపట్టేలా లేపాక్షి నిర్మాణాలు చేపట్టా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(ఎస్పీఏవీ)తో ఏపీ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీహెచ్డీసీ) ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత సమక్షంలో ఏపీ హ్యాండీక్రాఫ్ట్ ఎండీ విశ్వ, ఎస్పీఏవీ డైరెక్టర్ ఎస్.రమేష్ శుక్రవారం ఎంవోయూపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లేపాక్షి షో రూమ్‌లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ఉట్టిపట్టేలా ఆకర్షణీయంగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న లేపాక్షి షోరూమ్ లను ఆధునికీకరించి మరమ్మతులు చేపట్టి, ఆకర్షణీయమైన ఆకృతుల్లో నిర్మాణాలు చేపట్టానున్నారు. షో రూమ్‌ల బయట, లోపల కూడా మరమ్మతులు చేపట్టనున్నారు. వినియోగదారులను ఆకట్టుకునేలా షోరూమ్‌లను రూపొందించడం వల్ల వివిధ కళా రూపాల అమ్మకాలు పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. అదే సమయంలో ఏపీలోని పలు ప్రాంతాల సాంస్కృతిక వారసత్వాన్ని భావితరా లకు అందించే వీలుకలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(ఎస్పీఏవీ)తో ఏపీ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మూడేళ్లు అమలులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఏపీహెచ్డీసీ, ఎస్పీఏవీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫైబర్ నెట్ అధికారులతో మంత్రి జనార్దన్ రెడ్డి భేటీ

## - ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశం

అమరావతి: ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ జీవీ రెడ్డి చేసిన ఆరోపణలకు సంబం ధించి ఆ శాఖ అధికారులతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శుక్రవారం సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఫైబర్ నెట్‌లోని అధికారులపై చేసిన ఆరోపణ లకు ఆధా రాలు ఇవ్వాలని జీవీ రెడ్డిని కోరారు. రెండు రోజుల్లో తన ఆరోపణ లకు సంబంధించిన ఆధారాలతో వివరణ ఇస్తామని జీవీ రెడ్డి స్పష్టం చేశారు. ఫైబర్‌నెట్ ఎండీ దినేష్ కుమార్‌ను సైతం శనివారం సాయంత్రా నికి వివరణ ఇవ్వాలని మంత్రి జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఇరువైపులా వివర ణలు వచ్చాక వాటి ఆధారంగా ఈ వ్యవ హారంలో ముందుకు వెళ్లాలని మంత్రి జనార్దన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

## మాస్టర్‌ప్లాన్ ప్రకారమే

# పెంచలకోన క్షేత్రం అభివృద్ధి

మేలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



పెంచలకోన (చైతన్యరథం): ఉమ్మడి నెల్లూరు జిల్లా పెంచలకోనలోని శ్రీపెనుశీల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. పెంచలకోనలోని శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి వారిని, ఆదిలక్ష్మి అమ్మవారిని, ఆంజనేయస్వామి వారిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి శుక్రవారం మంత్రి ఆనం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రి ఆనంకి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సుభిక్షం, శాంతి, ఐశ్వర్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారమే పెంచల కోన క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి, భక్తుల సౌకర్యార్థం మరిన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ఈవో, అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులపై జగన్ మొసలి కన్నీరు!

మిర్చి రైతులపై దయామయుడుగా ప్రేమ ఒలక పోస్తూ..అభినయాలు ప్రదర్శిస్తూ.. కర్షక విన్యాసాలు చేశారు గుంటూరు మిర్చి యార్డులో మాజీ సీఎం జగన్‌రెడ్డి. రైతు పక్షపాతి ముసుగు వేసుకుని మిర్చి రైతులపై చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మిర్చియార్డులో వీరంగాలు వేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేరని, కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని, పంటలకు గిట్టుబాటు ధరలురాక ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారని, కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మిర్చి రైతుల పరామర్శ పేరుతో మిర్చి యార్డులోకి జొరబడి సీఎం చంద్రబాబుపై అవాకులు, చెవాకులు పేలారు. గత ఐదేళ్లు వ్యవసాయశాఖనే మూ తవేసిన, రైతుల జీవితాలను నాశనం చేసిన జగన్‌రెడ్డి ఉన్న పళంగా రైతులపై ప్రేమ చూపిస్తూ మొసలి కన్నీరు కార్చగానే తన వెంట రైతులు పరుగులు తీస్తారు అనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. ఆయన పరిపాలనలో ఏం జరిగిందో రైతులు అనుభవించారు. రైతులను మాయ మాటలతో మైమరిపించి నిండా ముంచిన ఘనత ఆయనదే. రైతుల ఉసురు తగిలే మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదన్నది వాస్తవం. వ్యవసాయ రంగ వెన్ను విరిచి నేడు అసలైన రైతు జన బాంధవుడను తానే అంటూ రైతులను నమ్మించాలని చూస్తున్నాడు.ఎన్నో సమస్యల గరళాన్ని గొంతులో దాచుకుని జాతికి అన్నం పెడుతున్న బోళా శంకరుడు రైతు. అటువంటి రైతు బతుకు జగన్‌రెడ్డి పాలనలో గాలిలో దీపమయింది.

జగన్ జమానాలో పండించిన పంటలకు గిట్టుబాటుధర కాదు కదా కనీస మద్దతు ధర కూడా దక్క లేదు. చీడ పీడలు, తెగుళ్లు బారిన పడినా, తుఫానులు వణికిం చినా, అకాల వర్షాలు, వరదలకు పంటలు నీట మునిగినా రైతుల కడగండ్లను ఏ మాత్రం పట్టించుకోలేదు. అధికారంలో వున్నప్పుడు తూఫానులు ,వరదలకు రైతుల కష్టం నీళ్లలో కుళ్లిపోతుంటే చక్రవర్తి లాగా నీరున్న పొలంలోకి దిగి పంటలను పరిశీలిం చలేదు. నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. కనీసం నేలపై కాలు పెట్టకుండా పొలం గట్టుకైనా వెళ్లకుండా జాతీయ రహదారిపై నుంచే పంట నష్టాన్ని పరిశీలించడానికి వీలుగా ప్రత్యేక టెంట్లు, వేదికలు ఏర్పాటు చేశారు. రైతుల సమస్యలను ఆలకించిం దీ లేదు.తుఫాను బాధితులను పరామర్శించడానికి వచ్చిన ముఖ్యమంత్రి హెలిప్యాడ్‌లో రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలికించుకున్నారు. ఒక పక్కన రైతుల కష్టం నీళ్లలో కుళ్లిపో తుంటే జగన్‌రెడ్డికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలకడం ఏమిటి? అడుగడుగునా బారికేడ్లు, ఎటుచూసినా పోలీసులే..అడుగడుగునా ఆంక్షలే. గోడు వెళ్లబోసుకుందామని వచ్చిన రైతులకు అవకాశం ఇవ్వలేదు. మొక్కుబడిగా వచ్చి వెళ్లారు. బాధ్యత లేని ముఖ్యమంత్రి ఉంటే అలానే ఉంటారని అనడానికి అదొక ఉదాహరణ. అటువంటి జగన్ నేడు రైతుల పట్ల ప్రేమ ఒలక బోయడం విడ్డూరంగా ఉంది. కర్షకుల బతుకులకు చితి పేర్చిన పాలన జగన్‌రెడ్డిదే. అంకెలగారడీలతో, అబద్ధాలతో రైతులను దారుణంగా దగా చేశారు. వ్యవసాయ పురోభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా నిస్సిగ్గుగా రైతులను వంచించారు. అరకొరగా రైతు భరోసా ఇచ్చి సమస్త రైతు సమస్యలు పరిష్కరించినట్లు పత్రికల్లో ప్రకటనలు గుప్పించి రైతులను తప్పుదారి పట్టించారు. అసమర్థత, అసంబద్ధ విధానాలతో వ్యవసారంగం వెన్ను విరిచారు. నేడు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు అత్యాధునిక వ్యవసాయం ఆవిష్కరణకు చంద్రబాబు ప్రభు త్వం కృషి చేస్తుంది. వ్యవసాయానికి, రైతులకు వెన్నుదన్నుగా నిలవడం కోసం చంద్రబాబు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతుంది.

నేడు మిర్చి ఎగుమతులు అంతగా లేకపోవడం. కనీస మద్దతు ధర కూడా దక్కక పోవడంతో మిర్చి రైతులు తీవ్ర ఆవేదన చెందడంతో రైతులు ఎదుర్కొంటున్న గిట్టుబాటు ధర సమస్యను ఆగమేఘాల మీద కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకువెళ్లడంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కూడా అంతే వేగంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టడంతో మిర్చి పంటకు గిట్టుబాటు ధర అంశంపై కేంద్రంలో కదలిక వచ్చింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌లో 25 శాతం ఉన్న సీలింగ్ ను ఎత్తివేసేందుకు కేంద్రం అంగీకారం తెలిపినట్లు సమాచారం. 75 శాతం మేర కొనుగోలుకు కేంద్ర అంగీకారం. మిర్చి ఉత్పత్తి వ్యయం మార్కెట్ ధరకు మధ్య తేడాను సరిదిద్ది మార్కెట్ ధర –ఉత్పత్తి వ్యయం మధ్య తేడా భరించడానికి కేంద్రం అంగీకరిం చినట్లు సమాచారం. సాగు ఖర్చులను క్షేత్రస్థాయిలో లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలని కేంద్రమంత్రిని కోరిన సీఎం చంద్రబాబు విజ్ఞప్తితో కేంద్రం చర్యలు చేపట్టింది. మిర్చి రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకు ని ఆదుకుంటామని సియం చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చారు.

నిజంగా జగన్‌కి రైతులపై అమితమైన ప్రేమ ఉంటే సోమవారం నుంచి అసెంబ్లీ జరగబోతుంది. అక్కడ మిర్చి రైతుల కోసం పోరాటం చేయాలి. అంతే తప్ప వీధుల్లో వీరంగాలు వెయ్యడం ఏమిటి? రాజకీయ లబ్ధి కోసం వైసీపీ గుండాలను, కిరాయి రౌడీలను వెంటేసుకుని మిర్చి యార్డుపై దండయాత్ర చెస్తారా? అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వా న్ని నిలదీసే ధైర్యం లేదు. జైలుకు వెళ్లి నేరస్థులను పరామర్శించడానికి గెలిపించామా? లేక తమ సమస్యల అసెంబ్లీలో మాట్లాడి పరిష్కరించడానికి గెలిపించామా అంటున్నారు ప్రజలు. తన హయాంలో క్వింటా మిర్చి రూ.20 వేలు పలికిందని చెబుతున్న జగన్ క్వింటా రూ.7 వేలుగా కనీస మద్దతు ధరగా నిర్ధారించి మిర్చి యార్డులో బోర్డు ఎందుకు పెట్టించారు? మార్కెట్ ధర కంటే తక్కువ ఎంఎస్‌పీ ప్రకటించిన జగన్ ఇప్పుడు క్వింటా రూ.20 వేలకు కొనాలని డిమాండ్ చేయడం ఎవరిని మోసం చేయడానికి? 2019–2022 మధ్య కాలంలో ధరలు పూర్తిగా పడిపోయాయి మరి ఆ రోజు మీరు మిర్చి యార్డు ను ఎందుకు సందర్శించ లేదు? అటువంటి జగన్‌కు ఇప్పుడు మిర్చి రైతులపై మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిది? 2017లో మిర్చి ధర రూ.6000 నుంచి రూ.8000 మాత్రమే ధర పలికినప్పుడు ఆ ధర చాలదని మద్దతు ధర ప్రకటించి రైతాంగానికి బోనస్‌గా రూ.130కోట్లు విడుదల చేసి దాదాపు 56,000 మంది రైతులను అదుకున్నది, సుమారు 87వేల మెట్రిక్ టన్నుల మిర్చిని కొనుగోలు చేసి ఒక్కో రైతుకు రూ.30,000 లబ్ధి చేకూర్చింది చంద్రబాబు ప్రభుత్వం అని జగన్ గుర్తించాలి.

నిజంగా ప్రజలు, రైతులపై జగన్‌కు ప్రేమ ఉంటే వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంది. అలా కాకుండా అసెంబ్లీకి దూరంగా ఉండి బయట తమ భజన మీడియా ముందు తన నివాసం నుండే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాననడం విడ్డూరం. ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్వరాలు ఉండకూడదా? ఏపీ లో ప్రజాస్వామ్యం బతికే ఉందా అంటూ ఆస్కార్ లెవల్లో రంకెలు వేసిన ఆయన అసెంబ్లీకి వెళ్లి ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించరు? ప్రతి విషయం ఆయన చెప్పినట్లే జరగాలనుకోవడం ఇది రాచరికం కాదు కదా? అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నించే, నిలదీసే ధైర్యం లేక సాకులు వెతుకుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని పలాయన వాదన వినిపిస్తున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్షం అడిగే ప్రశ్నలకు, వాటికి ప్రభుత్వం ఇచ్చే సమాధానాలు అధికారికంగా రికార్డు అవుతాయన్న విషయం వెర్రి వెంగళప్ప జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. ప్రజలు, వారి సమస్యలపై బాధ్యత ఉంటే ప్రతిపక్ష హోదాతో సంబంధం లేకుండానే సమావేశాలకు హాజరై ప్రజల పక్షాన నిలబ డి పోరాడటం చేయడం జగన్ బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పుకుని సమావేశాలు బహిష్కరించడం అంటే అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేక పారిపోవడమే అవుతుంది. తాము తమ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తేందుకే శాసనసభ్యులుగా గెలిపించి పంపాం తప్ప మీ సహచర నేరస్థులను జైలుకు వెళ్లి పరామర్శించడానికి గెలిపించలేదు అంటున్నారు ప్రజలు. సభలో పార్టీల సభ్యుల సంఖ్యాబలం ప్రకారమే విపక్ష నేత హోదా లభిస్తుందని తెలుసు. గత అసెంబ్లీలో సంఖ్యాబలం ఆధారంగానే తెలుగుదేశం సభ్యులకు సభలో సమయం కేటాయించిన విషయం గుర్తు లేదా? ఇప్పుడు సభ్యులతో సంబంధం లేకుండా సభలో సీఎం చంద్రబాబుతో సమానంగా మాట్లాడెందుకు సమయం, మైకు ఇవ్వాలని కోరడం ఇదేం పద్దతి? అసెంబ్లీ మీ జాగీరు అనుకొంటున్నారా? అసెంబ్లీ సమావేశాలకే వెళ్లకుండానే మైకు ఇవ్వరని వెళ్లడం లేదని సాకులు చెప్పడం ఏమిటి? మైకు ఇవ్వకపోతే సభలో నిరసన తెలిపే హక్కు సభ్యులకు ఉంది. ఐదేళ్లు తాను చేసిన పాపాలను కూటమి ప్రభుత్వం బయటపెడుతుందన్న బయంతో అసెంబ్లీకి వెళ్లడం లేదని అర్థం అవుతుం ది. నిజంగా రైతులపై ప్రేమ, అసెంబ్లీలో నిలదీసే ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి వెళ్లాలి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.

**- నీరుకొండ ప్రసాద్**

# మైనారిటీలకు మళ్లీ మంచిరోజులొచ్చాయి




- **ముస్లింల పక్షపాతి సీఎం చంద్రబాబు**
- **ఇమామ్ లు, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల హర్షణీయం**
- **సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నసీర్, ముస్లిం నాయకులు**

గుంటూరు(చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇందులో భాగంగా ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేశారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహ్మద్ నసీర్ అన్నారు. రాష్ట్రంలోని ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞత సభ, ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని అన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు వేల మసీదుల్లో ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5వేలు ఇచ్చేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని, ఇది ముస్లింల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన కేవలం ఎనిమిది నెలల కాలంలోనే ఇమామ్‌లు, మౌజన్ల ఆరు నెలల గౌరవ వేతనం రూ.45 కోట్లు విడుదల చేయడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలకు రంజాన్ తోఫా వంటి కానుకలు అందించారని గుర్తు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్ ముస్లింలకు మొండి చెయ్యి చూపారని విమర్శించారు. ఇమామ్ లకు, మౌజన్లకు గౌరవ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని, మైనారిటీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించకుండా మాయమాటలు చెప్పి మభ్యపెట్టి మోసం చేశారని మండిపడ్డారు. మళ్లీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ముస్లింలకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీరావలి, చిష్టి, జమీర్, హాఫీజ్, రఫీ, అన్వర్, భాషి, జాబి, ఉస్మాన్, అబ్దుల్లా, నూర్, ఖలీల్, అబ్బాస్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటిని ఘనంగా గెలిపిద్దాం

**- ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపు ఇచ్చారు. విజయవాడ సింగ్‌నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రగతికే ఓటేద్దాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహకరిద్దాం అంటూ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాని భారీ మెజారిటీతో గెలిపించవలసిన ఆవశ్యకతపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజాకి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పట్టభద్రుల ఓటర్లందరినీ కలిసి కోరాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల బాలట్ పేపర్ నమూనా కరపత్రం అందించి, ఓటు వేసే విధానం గురించి అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్‌బాబు, కడప ఆర్టీసీ రీజనల్ ఛైర్మెన్, అబ్జర్వర్ పూల నాగరాజు, సెంట్రల్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, ఘంటా కృష్ణమోహన్, నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల కోఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం : రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ ఛైర్పర్సన్ పొడపాటి



విజయనగరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ ఛైర్పర్సన్ పొడపాటి తేజస్వి, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు శుక్రవారం విజయనగరంలోని సంగీత మరియు నృత్య కళాశాలను సందర్శించారు. ఈ కళాశాల దేశంలో ఎంతో గొప్ప చరిత్ర కలిగి ఉందని, పూసపాటి విజయరామ గజపతి రాజు దీన్ని ప్రారంభించారని, హరికథ పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు మొదటి ప్రధానోపాధ్యాయుడిగా, అనంతరం ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు ద్వారం వెంకటస్వామినాయుడు ఈ బాధ్యతలను నిర్వహించారని వారు గుర్తు చేశారు. ఘంటసాల మాస్టారు పి.సుశీల, సాలూరు రాజేశ్వరరావు వంటి గొప్ప సంగీత విద్వాంసులు ఇక్కడ విద్యనభ్యసించారని తెలిపారు. 2019లో ఈ కళాశాల వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం అభివృద్ధి నిధులు మంజూరు చేసి కళాశాల అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు. అయితే, గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం ఈ కళాశాలపై పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంభించిందని, ఏ చిన్న సహాయమూ అందించలేదని పొడపాటి తేజస్వి అన్నారు.

నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఈ కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ... ఈ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు సింహాచలం చౌల్ట్రీలో భోజనం ఏర్పాటు చేయాలని ముందుగా నిర్ణయించారని, అయితే వైసీపీ ప్రభుత్వం గత ఏడాదిన్నరుగా ఆ విద్యార్థులకు భోజనం కూడా లేకుండా చేసిందన్నారు. నేడు, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ ఛైర్పర్సన్ పొడపాటి తేజస్వి స్వయంగా కళాశాల సందర్శించడం, ఎన్డీయే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. అనంతరం పొడపాటి తేజస్వి, మహారాజా సంస్కృత కళాశాలను కూడా సందర్శించి, అక్కడి విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశమయ్యారు. కళాశాల వసతులను మెరుగుపరిచే దిశగా చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. సంస్కృత విద్యాభివృద్ధికి ప్రభుత్వ మద్దతుతో మరింత ప్రోత్సాహం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## పాకలపాటి రఘువర్మకి ఎదురులేని మెజారిటీ ఇవ్వండి

• పిలుపునిచ్చిన టీడీపీ ఎమ్మెల్యే విజయచంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): పాకలపాటి రఘువర్మకి ఎదురులేని మెజారిటీ ఇవ్వాలని టీడీపీ ఎమ్మెల్యే విజయచంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తవలస కెపిఎం హై స్కూల్లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి తరపున ఆయన ఉపాధ్యాయ ఓటర్లకు కలుసుకొని పాకలపాటి రఘువర్మకి ఎదురులేని మెజారిటీని సాధించేందుకు ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీ సాధించేటట్లు చూడాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఉపాధ్యాయ ఎంఎల్సీగా రఘువర్మను గెలిపించి శాసన మండలికి పంపిస్తే ఉపాధ్యాయ సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సంఘ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటేయండి

పాలకొండ (చైతన్యరథం): ఈనెల 27వ తేదిన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గురవాన నారాయణరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గం టీడీపీ ఇన్ఛార్జ్ పడాల భూదేవి, అధ్యక్షతన పాలకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టీడీపీ తరపున ఎన్నికల పరిశీలకులుగా గురవాన నారాయణరావు పాల్గొని మాట్లాడుతూ... జాతీయ పార్టీ అధ్యక్షులు, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మని గెలిపించాలని కోరారు.

## టమాటా రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

పార్వతిపురం (చైతన్యరథం): టమోటా పంట పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. ప్రస్తుతం టమాటా పంటకు గిట్టుబాటు ధర లేని కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం టమోటా పంటను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి టమాటా పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా విక్రయించడం జరుగుతుందని ఎమ్మెల్యే జగదీశ్వరి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెలిపారు. టమాటా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల టీడీపీ కన్వీనర్ అక్కినేని మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్త మునాయుడు, మరడాన తవిటి నాయుడు, ద్వారపురెడ్డి సత్యన్నా రాయణ(సత్తిబాబు), కోట భరత్ కుమార్ (సుమన్), మరడాన సింహాచలంనాయుడు, ఎం బి విజయవాంకుసం, బొత్స జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



## అంతుచిక్కని వ్యాధి... పిట్టల్లా రాలుతున్న కోళ్లు



ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయగోదావరి జిల్లాలను బర్డ్ ఫ్లూ వైరస్ అతలాకుతలం చేస్తోంది. నిన్నటి వరకూ ఫారమ్ కోళ్లను పొట్టనపెట్టుకున్న మహమ్మారి ఇప్పుడు నాటుకోళ్లను వదలడం లేదు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు దీవిలో నాటుకోళ్లకు సైతం బర్డ్‌ఫ్లూ వైరస్ కబళిస్తోంది. రాజోలు దీవిలోని సుమారు 95 గ్రామాల్లో ఈవైరస్ కారణంగా నాటుకోళ్లు మృత్యువాత పడుతున్నాయి. భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో నాటు కోళ్లు పెంచే రైతులు లబోదిబోమంటున్నారు. ఈవైరస్ కారణంగా గత 15 రోజుల నుంచి కోళ్లు పిట్టల్లా రాలిపోతున్నాయని చెబుతున్నారు రైతులు. వైరస్‌ను కట్టడి చేసేందుకు అనేక రకాల వ్యాక్సిన్లు వేయించినా.. ఫలితం లేకుండా పోయిందంటున్నారు. ఒక్కో కోడిని సంవత్సరానికి పైగా వేలల్లో ఖర్చు చేసి పెంచుకుంటున్నామని చెబుతున్నారు. కోళ్ల మృత్యువాత పడడంతో లక్షల్లో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వైరస్ కట్టడికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిన్నారు రైతులు. మరోవైపు కోళ్ల ఫారాల్లో అపరిశుభ్ర వాతావరణమే బర్డ్‌ఫ్లూ వైరస్ వ్యాప్తికి కారణమంటున్నారు పశుసంవర్ధక శాఖ అధికారులు. వైరస్ కారణంగా ఆదిలాబాద్‌లో చికెన్ మార్కెట్ వారంపాటు బంద్ చేశారు వ్యాపారులు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ అమ్మకాలు తగ్గడంతో.. వ్యాపారాలు లేక చికెన్ మార్కెట్ బంద్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలి : ఎంజీఆర్

పాతపట్నం (చైతన్యరథం): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి విజయమే లక్ష్యంగా పాటుపడాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గపరిధిలోని ఐదు మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికల్లో ఉపాధ్యాయుల ఆశీస్సులతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మను గెలిపించేలా సమష్టిగా పాటుపడాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పరిశీల కుడు గొట్టపు వెంకటనాయుడు, ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు, ఎన్డీయే కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## విద్యావేత్త ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు తథ్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన అభ్యర్థి, మాజీమంత్రి, విద్యావేత్త ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు తథ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రాష్ట్ర భవిష్యత్తు గురించి ఉపాధ్యాయులు ఆలోచించాలని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టారని, సీఎం చంద్రబాబునాయుడు ఒక వైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఇటువంటి ఎన్డీయే కూటమి ప్రభుత్వంకి మనమందరం అండగా నిలవాలంటే, ఎన్డీయే కూటమి బలపరచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఉపాధ్యాయులు, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

**మొహిద్దీన్‌పాలెం దర్గా ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆర్.అగ్రహారం మొహిద్దీన్ పాలెం నందు గల "హజ్రత్ సయ్యద్ షాహ్ మొహిద్దీన్ బాద్ షా ఔలియా రహ్మ" దర్గా ఉరుసు ఉత్సవాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవికి నిర్వాహకులు, ఫకీర్లు మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి బాబాకు చాదర్ సమర్పించగా దర్గా పెద్దలు దువా నిర్వహించి, ఆమెకు బాబా ఆశీస్సులు, ప్రసాదాలు అందజేసి, ఎమ్మెల్యే గళ్ళా మాధవిని సత్కరించారు. ఫిబ్రవరి 16, 17వ తారీకు నందు అద్దంకిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్బి డీఏస్కెఐ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలలో గుంటూరు పట్టణానికి చెందిన ఏఎస్ జూడో కరాటే ఫిట్నెస్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరవేశారు. అలాగే ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గెలుపొందిన క్రీడాకారులు అందరికీ కూడా సర్టిఫికెట్, ట్రోఫీ, శాలువాలతో విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, అబ్దుల్ రహీం, చంద్రగిరి బాబు, మొవ్వా వేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్‌లో వేగుళ్ళ ఆకస్మిక తనిఖీ



మండపేట (చైతన్యరథం): అన్నార్తుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు అందరికీ ఉపయోగకరంగా ఉంటున్నాయని మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డులోని అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వండి వడ్డించిన భోజనాన్ని స్వయంగా ఎమ్మెల్యే ఆరగించారు. ఈ సందర్భంగా అక్కడ అన్న క్యాంటీన్ కు వచ్చిన వారిని నాణ్యత గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అన్నం చాలా బాగుంటుందని అక్కడ తిన్నవారు ఎమ్మెల్యేకు వివరించారు. ఆహార పదార్థాల లను తిని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్‌కు వచ్చేవారికి నాణ్యమైన భోజనం అందివ్వాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం అక్కడ షెడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు ఎంతో ఉపయోగపడే అన్నా క్యాంటీన్ ల వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజల కడుపు నిండుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దీనిని నిలిపి చేసిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దీనిని పునర్ధరించినట్టు తెలిపారు. ప్రతిరోజు ఇక్కడ ఇచ్చే ఆహారాలు నాణ్యతతో ఉండాలని తాను తరచూ ఇక్కడకు పరిశీలనకు వస్తానని చెప్పారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పాలచర్ల శిరీష్, పదం ఆనంద్, తదితరులు ఉన్నారు.

## పేరాబత్తులను గెలిపించండి : బండారు



కొత్తపేట (చైతన్యరథం): రావులపాలెంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. స్థానిక ఇందిరా కాలనీలో శుక్రవారం జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, వడ్లమూడి రామారావు, కోట వెంకటేశ్వరరావు, పడాల బుల్లి కొండారెడ్డి, సిద్దిరెడ్డి శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం): ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరాంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట టౌన్‌లో గల పలు విద్యాసంస్థల్లో పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. ముందుగా శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్‌లో అధ్యాపకులను ఓట్లు అభ్యర్థించి భాష్యం పబ్లిక్ స్కూల్, శ్రీ ప్రజ్ఞ ఇన్స్టిట్యూషన్స్, అక్షర కాలేజ్, ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం వారిని, ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజ్ వంటి విద్యాసంస్థలోని పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 42 సంవత్సరాలుగా ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్న టీడీపీ 12 సంవత్సరాలుగా ప్రజా పోరాటాలు చేస్తున్న జనసేన పార్టీ, భారతదేశంలోని ఉత్తమ పరిపాలనందిస్తున్న బీజేపీ పార్టీలు కలిసి కూటమిగా బలపరిచిన రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మన నియోజకవర్గానికి కావాల్సిన అన్ని పనులు పూర్తి చేయించుకోవచ్చు ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో నియోజవర్గం అభివృద్ధి పదంలో నడిపించుకుందామని అన్నారు. ముఖ్యంగా నాకు రాజకీయ శిష్యులు సౌమ్యుడు, 30 సంవత్సరాలుగా నిస్వార్ధంగా రాజకీయ సేవ చేస్తున్న రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, కందుల చిట్టిబాబు, పాంద్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బస్వా చినబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, చిరంజీవి, కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో అయితాబత్తుల ఎన్నికల ప్రచారం



అమలాపురం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏ. వేమవరం, వేమవరప్పాడు గ్రామాలలో పర్యటించి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధితో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహ కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మంద గెద్దయ్య, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ, నల్లా శ్రీధర్, ఆకుల బుజ్జి, కంచిపల్లి అబ్బులు, లింగోలు పండు, నాగ మానస, నల్లా వెంకటేశ్వరరావు, సర్పంచ్ దాసం గోపి, నెహ్రు, రావూరి వెంకట రామారావు, భాగవన్నారాయణ, మంథా ఫణి, వైస్ ప్రెసిడెంట్ వాకపల్లి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు వాకపల్లి వెంకటేశ్వరరావు, గ్రామకమిటీ అధ్యక్షులు కొమబత్తుల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల విజయమే మా ధ్యేయం : ఆదిరెడ్డి అప్పారావు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయమే తమ ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన పరిశీలకులు బత్తుల తాతబాబు, జనసేన పార్టీ నగర ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, టిఎన్టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాస్ తదితరులతో కలిసి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్లను కలుసుకుని వారికి కరపత్రాలు, నమూనా బ్యాలెట్ పేపర్లు అందచేసి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నీతి నిజాయితీ గల వ్యక్తి అని, ఆయనకు పట్టభద్రులు ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన ఉందన్నారు. రాజశేఖర్‌ను గెలిపిస్తే శాసన మండలిలో తన వాణిని వినిపించి ప్రయోజనాలు చేకూర్చుతారని అన్నారు. పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదుట 1 నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని గ్రాడ్యుయేట్లను మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కోరారు. ఆయన వెంట స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## రాష్ట్రం గురించి ఆలోచించే నాయకుడికి అండగా నిలవాలి

**●భావోద్వేగాలకు అతీతంగా కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలి : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): విద్యార్థి దశనుంచే ప్రతిఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని, జాతీయ.. అంతర్జాతీయ పరిస్థితులపై పట్టు పెంచుకోవాలని, అప్పుడే యువతకు తమచుట్టూ ఉండే సమాజం.. తమ రాష్ట్ర పరిస్థితులపై అవగాహన ఉంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలో పలు విద్యాసంస్థల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న తరుణంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులతో వరుస సమావేశాలు నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. విద్యాభ్యాసం ముగిసిన తర్వాతే అసలైన జీవితం ఆరంభమవుతుందనే వాస్తవాన్ని యువత గ్రహించాలన్నారు. చదివిన చదువకు తగిన ఉద్యోగం దొరక్కపోతే, తాము బాధపడటమే గాక, కుటుంబం కూడా వేదన అనుభవిస్తుందనే నిజాన్ని యువత గుర్తించాలన్నారు. యువత జీవితాలు బాగుండాలంటే, రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులు.. పేరుపొందిన కంపెనీలు, సంస్థలు తరలిరావాలన్నారు. అప్పుడే రాష్ట్రంలోని యువతకు ఉపాధి లభిస్తుందని, తద్వారా రాష్ట్రం కూడా అభివృద్ధి చెంది, ప్రజలకు ఆదాయం సమకూరుతుందన్నారు. ఆ విధంగా భవిష్యత్ ను ముందే ఆలోచించే నేర్పు, దూరదృష్టి కలిగిన నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటేనే మనం అనుకున్నవి సాధ్యమవుతాయన్నారు. అలాంటి నాయకుడు కూటమిప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడుపుతూ, చిన్నారులు మొదలు అన్నివర్గాల వారి సంతోషం కోసం విరామం లేకుండా పనిచేస్తున్నాడని పుల్లారావు పేర్కొన్నారు. తాత్కాలిక ప్రయోజనాలు, భావోద్వేగాలకు అతీతంగా యువత రాష్ట్రశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిఅభ్యర్థిని గెలిపించాలని ప్రత్తిపాటి కోరారు. పట్టణంలోని ప్రసన్న లక్ష్మి విద్యాలయం, బి.ఆర్.ఐ.జి పాఠశాల, నిఖిల, రోహిణి డిగ్రీ కళాశాలలు, మోడ్రన్ కళాశాల, ఏ.ఎంజీ విద్యా సంస్థల్లోని వారిని కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలపాలని పుల్లారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, మద్దుమాల రవి, నరసింహారావు మాస్టర్, ఇనగంటి జగదీష్, బీజేపీ, టీడీపీ నాయకులు తదితులున్నారు.

## స్నేహిశీలి, మృదుస్వభావి పేరాబత్తులను భారీ మెజారిటీతో గెలిపిద్దాం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్నేహశీలి, మృదుస్వభావి, మనందరి వాడైన పేరాబత్తుల రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి, ఈనెల 27వ తేదీన జరిగే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాసన మండలిలో కూడా మనకు బలం ఉండాలని, విద్యావేత్త రాజశేఖర్‌ను శాసన మండలికి పంపించేందుకు మనమందరం సన్నద్ధం కావాలని, తెలుగుదేశం, జనసేన, బీజేపీ, బలపరిచిన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు ఓటు వేసేందుకు పట్టభద్రులు సానుకూలంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం న్యాయ వ్యవస్థల్ని కూడా తప్పుదారి పట్టించిందని, న్యాయ వ్యవస్థలో అనేక మార్పులు రావలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు, పరిశీలకులు ఎం.తేజవతి, అనపర్తి వీరభద్రరావు, నర్సింగ్ శ్రీనివాస్, సింగ్ సురేంద్ర, రాచపల్లి ప్రసాద్, కొత్తూరు ఆనంద్, నామ సత్యనారాయణ, కే.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



వేమూరు (చైతన్యరథం): ఈనెల 27వ తేదిన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. ఎన్నికల కోడ్ ఎత్తివేసిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు పెద్దఎత్తున కల్పన చేపడతామని అన్నారు. ఐదేళ్ల 20 లక్షల ఉద్యోగాలు కల్పన కోసం చంద్రబాబునాయుడు, లోకేష్ కృషి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ముస్తక్ అహ్మద్, వంగ సాంబిరెడ్డి పాల్గొన్నారు.

**పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం**

ముఖ్యమంత్రి సహాయ నిధినుండి భట్టిప్రోలు మండలం, ఐలవరం గ్రామానికి చెందిన సలగల బసవమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. శస్త్రచికిత్సకు అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ బిల్‌ని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం కార్యాలయానికి పంపించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూపంలో రూ.2,04,379 మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని బాధిత కుటుంబానికి నక్కా ఆనందబాబు అందజేశారు.

# ఆలపాటి గెలుపుకై గుడివాడలో కూటమి నేతల విస్తృత ప్రచారం



గుడివాడ (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ.. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి మంత్రి రవీంద్ర గుడివాడలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు విద్యాసంస్థలకు కూటమి నేతలతో కలిసి వెళ్లిన మంత్రి రవీంద్ర.. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో ఉపాధ్యాయులు మరియు పట్టభద్రులు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ కూటమి నేతలు ముమ్మర ప్రచారం చేస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావి సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చట్టసభలను ఏ విధంగా అపహాస్యం చేశారో మనమందరం చూసామని.. ఆలపాటి రాజా లాంటి వ్యక్తులు చట్టసభలకు వెళ్తే ప్రజలకు మరింత మంచి జరుగుతుందని రవీంద్ర పేర్కొన్నారు.

**ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ..** మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎంతో సేవ చేసిన ఆలపాటి రాజా లాంటి మంచి వ్యక్తి, శాసనమండలిలోకి వెళితే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని నారాయణరావు విజ్ఞప్తి చేశారు.

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..** విద్యార్థి దశ నుండి ఆలపాటి రాజాను ప్రత్యక్షంగా చూస్తున్నానని.. ఆదర్శవంతమైన రాజకీయాలు చేసే మంచి వ్యక్తి ఆలపాటి రాజాకు పట్టభద్రులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# సాగునీటి సంఘాల ప్రతినిధులు... జలవనరుల అభివృద్ధికి కృషి చేయాలి



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని సాగునీటి సంఘాల ప్రతినిధులు జలవనరుల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య తరపున సమాజంలో పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ... ప్రత్యేకంగా గో-గ్రీన్ క్యాలెండర్‌ను, ఇంజనీరింగ్ డైరీని రూపొందించారు. ఈ క్యాలెండర్‌ను, డైరీని విజయవాడ ఎం.జీ రోడ్డులోని జలవనరులశాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ... సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా, ఇంజనీరుగా ఆంధ్రప్రదేశ్‌లో నీటి యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం కోసం, కృష్ణాజలాలపై ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు వున్న హక్కుల కోసం గత 28 సంవత్సరాలుగా సాగునీటి సంఘాల రాష్ట్ర ప్రతినిధిగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు విశేషంగా కృషి చేస్తున్నారని అభినందనలు తెలియజేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని సాగునీటి సంఘాల ప్రతినిధులు అందరూ వారి పరిధిలో జలవనరుల రంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు కొమ్మరెడ్డి రాజేష్, యార్లగడ్డ రవిబాబు, పొమర్తి శ్రీనివాసరావు, కటారి కోటేశ్వరరావు, బొప్పుడి కాశీబాబు, రాపర్ల బాలకృష్ణ, నల్లజర్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం : కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజుపాలెం మండలం కేజీబీవీ స్కూల్, రాజుపాలెం జెడ్పీటీసీ పాఠశాల, అనుపాలెం హైస్కూల్ టీచర్లతో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్న ఆయన... ఉపాధ్యాయులు, ప్రతిభావంతులు, మేధావులు అందరు కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటేసి అత్యధిక మెజారిటీతోటి గెలిపించాలని అభ్యర్థించారు. గత ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ఉపాధ్యాయుల పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు.

# రామలింగేశ్వస్వామి గుడి ఘాట్‌రోడ్ పనులు వేగంగా పూర్తి చేయాలి



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ రామలింగేశ్వరస్వామి ఆలయం, ఘాట్ రోడ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు. ఇప్పటి వరకు సగం పనులు కూడా పూర్తి చేయలేదని వాటన్నింటిలో వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న 50 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇబ్బందుల్లేకుండా వసతుల విషయంలో ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.2 కోట్లకుపైగా నిధులతో చేపట్టిన వినుకొండ రామలింగేశ్వరస్వామి దేవాలయ ఘాట్ రోడ్డు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. డీఈ అశోక్, దేవాదయశాఖ అధికారులను పిలిచి పనుల పురోగతి వివరాలు సమీక్షించారు. ఇంకా సగం కూడా కాకపోతే ఎలా అని, ఘాట్‌రోడ్ కాగానే అనుబంధ రోడ్లు కూడా పూర్తి చేయాల్సి ఉందన్నారు. అలానే ఘాట్ రోడ్ దెబ్బతినకుండా డ్రెయినేజీ నిర్మాణం, రాళ్లు జారి పడకుండా కొండ వాలులు బలోపేతం తప్పక చేపట్టాలన్నారు. పాదయాత్రగా కొండపైకి వచ్చేవారి కోసం దారి మొత్తం విద్యుదీకరణ, లైటింగ్ ఉండాలని సూచించారు. ఘాట్ రోడ్ మొత్తం ఆహ్లాదం, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, ఇది ఒక మంచి పర్యాటక క్షేత్రంగా కూడా విలసిల్లేలా వాస్తు ప్రకారం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తొలగిస్తాం : దేవినేని ఉమా



పొన్నూరు (చైతన్యరథం): ఉపాధ్యాయులు గతం వైసీపీ హయాంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారిపై యాప్‌ల భారం విపరీతంగా ఉందని, ఇక ఆ యాప్ ల భారం తొలగించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది" అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు వివరించారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం వెనిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద ఉపాధ్యాయులు పట్టభద్రులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందజేశామని, డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం తీసుకువచ్చారని గుర్తుచేశారు. గతంలో విజయవాడలో ఉపాధ్యాయులు దెబ్బకు జగన్‌కు మొదటిసారిగా భయం పుట్టిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్‌ల భారం తగ్గించామని, ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమిక్ యాప్‌ల బాధ్యతను తొలగించే అంశాన్ని కూటమి ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం విజయవాడలో ప్రచారం

- పాఠశాలల్లో ప్రచార కరపత్రాలు పంపిణీ చేసిన నాగుల్ మీరా, ఫతావుల్లాహ్, ఎమ్.ఎస్.బేగ్



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ తొలిప్రాధాన్యత ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గం ఎన్డీయే కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం 54,53 డివిజన్లలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ హై స్కూల్, మహమ్మద్ అలీపురం పాఠశాలతో పాటు మరో ఉర్దూ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27వ తేదీ జరగబోయే ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి రామారావు ఉపాధ్యాయులకు ఎన్నికల కరపత్రాలు పంపిణీ చేసి మొదట ప్రాధాన్యత ఓటుగా ఒకటో అంకె వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ అప్పాజీ, జనసేన కార్పొరేటర్ పెద్దబాబు, 54వ డివిజన్ అధ్యక్షుడు షేక్ సలీం, 55వ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ జాహిద్, టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, ఎన్టీఆర్ జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు షేక్ నాగూర్, గుర్రంకొండ, సుఖాసీ సరిత, పల్లిపాగు ప్రసాద్, తాజ్జుద్దీన్, బీజేపీ నాయకులు దాడి అప్పారావులతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి వైభవం దిశగా ఏపీ

**- కూటమి పాలనతో రాష్ట్రానికి మంచి రోజులు - షర్మిల వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలి**

**- వీసీయూ ఉద్యోగాలు అమ్మేసుకున్న కాకాణి అండ్ బ్యాచ్ ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫైర్**



కాకుటూరు, (చైతన్యరథం) : ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రధానంగా వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖలు మూతపడ్డాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. వెంకటాచలం మండలం కాకుటూరులో కొత్తగా నిర్మించిన సిమ్మెంటు రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కీలకమైన ఇరిగేషన్ కాలువలు కనీసం పూడికతీతకు నోచుకోలేదన్నారు. వైసీపీ నేతలు పనులు చేయకుండానే బిల్లులు చేసేసుకున్నారన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో గుంతలు కూడా పూడ్చలేక రహదారులను అస్తవ్యస్తంగా మార్చారన్నారు.వ్యవసాయ శాఖ పరిధిలో అయితే మరీ దారుణమన్నారు. బిందు తుంపర్ల సేద్యంగానీ, యాంత్రీకరణ గానీ లేవన్నారు. సూక్ష్మ పోషకాలు అసలే లేవన్నారు. కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే పథకాలను కూడా మూలనపెట్టేశారన్నారు. దేశవ్యాప్తంగా అమలైన పథకాలను ఏపీలో కనిపించకుండా చేశారన్నారు. సెంట్రల్ గవర్నమెంటు 60 శాతం నిధులు ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్ పథకం ఐదేళ్లూ ఊసేలేకుండా పోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి కలెక్షన్లలో మునిగితేలితే ఇరిగేషన్ మంత్రి ఆ పదవి హెూదాను నడిరోడ్డుపై దిగజార్చి వికారం కలిగించే వికృత నృత్యాలకు పరిమితమయ్యారన్నారు. ఒక విధ్వంసకరమైన పాలన నుంచి బయటపడిన ఏపీ కూటమి ప్రభుత్వ పాలనలో పూర్వవైభవం దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నారన్నారు. ప్రజలకు తాగునీరు అందించే జలజీవన్ మిషన్ ను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఆ పథకాన్ని తిరిగి అమలు చేసి రిజర్వాయర్ల ద్వారా తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జలజీవన్ మిషన్‌ను ఎందుకు చేయలేకపోయారన్నారు. ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా ఎందుకు మిగిల్చారో వివరించాలన్నారు. జగన్ రెడ్డి ఏటా ప్రకటిస్తామన్న జ్యాబ్ కాలెండర్ ఏమైపోయిందని నిలదీశారు. డీఎస్సీ నోటిఫికేషన్లు ఏమైపోయాయో వారికే తెలియాలన్నారు. ఒక ముఖ్యమంత్రికి ఎలాంటి అవ లక్షణాలు ఉండకూడదో అలాంటివన్నీ పెట్టుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విరుచుకుపడ్డారు. మిర్చికి రూ.7 వేలు ధర నిర్ణయిస్తూ 2020లో జీఓ ఎంఎస్ నెం 28 ఇచ్చిన జగన్‌రెడ్డి ఈ రోజు మొసలి కన్నీరు కార్చి తాను జగత్ కిలాడీనని మరోసారి నిరూపించుకున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం మిర్చి రైతులకు అండగా ఉందని కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆ మేరకు ధర కూడా రోజురోజుకీ పెరుగుతోందన్నారు. జగన్మోహన్ రెడ్డి మొదట తోడబుట్టిన చెల్లెలు మాటకు సమాధానం చెప్పాలని నా స్నేహితుడు కాకాణికి హితవు పలుకుతున్నానని సోమిరెడ్డి కోరారు. ఐదేళ్లు చేసిన పాపాలకు కాకాణి లాంటి వారు నోరుమూసుకుని ఉండాలన్నారు. దమ్ముంటే షర్మిల మాటలకు సమాధానం చెప్పాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పరువు రాష్ట్రం, దేశంలోనే కాదు ఇంట్లో కూడా పోయిందన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ ఏర్పాటు కోసం కాకుటూరు రైతులు తమ భూములను త్యాగం చేశారన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఏడుగురు నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించామన్నారు. వైసీపీ హయాంలో కాకాణి ఆయన చెంచాలు కలిసి 69 ఉద్యోగాలు అమ్ముకున్నారన్నారు. భూములు కోల్పోయిన రైతుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాల్సిన బాధ్యతను విస్మరించి నిస్సిగ్గుగా రేటు కట్టి అమ్మేశారన్నారు. ఈ రోజుకీ 48 మంది నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.

## పేదవాడిని.. వారి కష్టాలు తెలుసు

**జాబు మేళాలో ఎమ్మెల్యే సునీల్**

గూడూరు, (చైతన్యరథం): పేద కుటుంబం నుండి వచ్చిన తనకు పేదల కష్టాలు తెలుసు అని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అద్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. గూడూరు పట్టణంలోని డీ.ఆర్.డబ్ల్యూ కళాశాలలో ఎపి స్కిల్ డెవలప్ కార్పోరేషన్ అద్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించారు .ఈ జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి నిరుద్యోగులు హాజరయ్యారు.మేళాలో 350 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లా డా రు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ అధికారి లోక్ నాథం, నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు,వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాయచోటి మార్కెట్‌లో సమస్యల తిష్ట

**టమోటా రైతులకు గిట్టుబాటు ధర టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి**



రాయచోటి, (చైతన్యరథం): పట్టణంలోని కూరగాయల మార్కెట్ ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మణ్ రెడ్డి సందర్శించారు. అక్కడ ఉన్న విక్రయ దారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి మార్కెట్లో మౌలిక సదుపాయాలు కావలసిన మేరకు లేకపోవడంతో ఇటు వ్యాపారులు అటు కొనుగోలుదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తద్వారా ప్రజలు మార్కెట్‌లోనికి వచ్చి కూరగాయలు కొనే పరిస్థితులు లేవని ఆయన తెలిపారు. మార్కెట్ మార్కెట్‌కు సంబంధించి పూర్తిస్థాయిలో ప్రహరీ గోడ, గేట్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వ్యాపారస్తులు తెలిపారని వారం రోజులోగా మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చార. ప్రతి సంవత్సరం టమోటాకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరలో మంత్రితో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన రైతులకు మరొక అనువైన స్థలంలో నూతన మార్కెట్‌ను ఏర్పాటు చేసి వారిని కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తామని రవాణా శాఖ మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## దర్శి రైతులకు త్వరలో కోల్డ్ స్టోరేజ్‌లు

**తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, (చైతన్యరథం): పండించిన పంటలకు మద్దతు ధర లభించడానికి కోల్డ స్టోరేజ్ అందుబాటు లోకి రావడం అవరమని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆ దిశగా అడుగులు వేస్తోందని రైతులు ధరలు లేక ఇబ్బందులు పడుతుంటే స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి రైతులకు మేలు చేకూర్చేందుకు కృషి చేయడం అభినందనీయమని రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించి కొనుగోలు చేసేందుకు వీలుగా సీలింగ్‌ను 75 శాతం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టడం మన ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఫలితమన్నారు. నియోజకవర్గంలో కూరగాయల రైతులను ఆదుకునేందుకు మన ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నరు. ముఖ్యంగా కురిచేడు, తాళ్లూరు, దర్శి మండలాల్లో కూరగాయల సాగు తో రైతాంగం జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం కురిచేడు మండలం బోదనంపాడు గ్రామంలో టమోటా రైతులకు భరోసా ఇచ్చారు. పండించిన టమాటా పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేయడం రైతులకు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, అగ్రికల్చర్ అదికారులు కురిచేడు మండల టీడీపీ అధ్యక్షులు పిడతల నేమిలయ్య తదితరులు ఉన్నారు.

## భవిష్యత్తులో స్పోర్ట్స్ హబ్‌గా చంద్రగిరి

**- టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, డాక్టర్ సి దివాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

చంద్రగిరి, (చైతన్యరథం) : చంద్రగిరి భవిష్యత్తులో స్పోర్ట్స్ హబ్ గా గుర్తింపు పొందుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రగిరి బాయ్స్ హై స్కూల్ వేదికగా శుక్రవారం జరిగిన టెన్నిస్ బాల్ స్టేట్ ఛాంపియన్షిప్-2025 ముగింపు కార్యక్రమానికి ఆయన ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని పలు పంచాయితీలలో ఎంతో ప్రతిభగల యువత ఉన్నారని, వారిని క్రీడల వైపు ప్రోత్సహిస్తే రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. అకాడమిక్ విద్యతో పాటు క్రీడలలో రాణిస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోగలమన్నారు. క్రీడల్లో రాణించే యువత కోసం సీఎం చంద్రబాబు క్రీడా రిజర్వేషన్ల శాతం పెంచారని, ఈ రిజర్వేషన్లు విద్యార్థుల ఉన్నత విద్యకు, ఉపాధి ఉద్యోగ అవకాశాలకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. చంద్రగిరి యువత ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంటును చంద్రగిరిలో నిర్వహించి క్రీడాకారులకు వసతులు కల్పించిన అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రతిభ చూపిన క్రీడాకారులకు బహుమతులను ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రణీత్ , రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం దివాకర్ రెడ్డి , ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి కాసేపు సరదాగా క్రికెట్ ఆడుతూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు.



## అభివృద్ధి పనులకు శ్రీకారం

**శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే కోటంరెడ్డి**



నెల్లూరు, (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గంలోని 20వ డివిజన్ ఇస్కాన్ సిటలో 40లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైన్ పనులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలలలో 20వ డివిజన్ అభివృద్ధికి 3 కోట్ల రూపాయల నిధులను కేటాయించామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు. ఇస్కాన్ సిటీకి అతి సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై కనపర్తిపాడు క్రాస్ రోడ్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి కోసం నాలుగేళ్లు పోరాటం చేస్తే ఇప్పటికి ఆ కల సాకాంమై పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. డివిజన్‌లో ఇంకా కొన్ని సమస్యల తమ దృష్టికి వచ్చాయని వాటిని కూడా సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తానని చెప్పారు. ఎన్నికలకు ముందు మాత్రమే రాజకీయాలని ఎన్నికల తర్వాత నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలే తన ఎజెండా అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 20 వ డివిజన్ టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు.. మీ పంట ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**టమోటా రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా**

**పంటను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**

**కిలో రూ.8 లతో కొంటామని హామీ**

ఆలమూరు, (చైతన్యరథం): టమోటా పంటకు గిట్టుబాటు ధరలు లేవని రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వమే మీ పంట కొనుగోలు చేస్తుందని రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా ఇచ్చారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామసమీపంలో రైతులు నారాయణ తదితరులు సాగు చేసిన టమోటా పంటను ఆమె పరిశీలించారు. పంటకు ఎంత పెట్టుబడి పెట్టారు ఎంత మేర దిగుబడి వచ్చింది. ప్రస్తుతం ధర ఎంత వరకు పలుకుతోందని ఆరా తీశారు. మొన్నటి వరకు ధరలు బాగా ఉండేవని ప్రస్తుతం ధరలు తగ్గిపోయాయన్నారు. కనీసం మార్కెట్ కు తరలిస్తే పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. మార్కెట్లో ప్రస్తుతం 15కిలోల బాక్స్ 50నుంచి వంద రూపాయలు పలుకుతోందని అది కూడా మొదటి రకానికి మాత్రమే ఈ ధర ఉందని అన్నారు. కనీసం 150నుంచి నుంచి 250రూపాయల వరకు ధర ఉంటే.. తమకు గిట్టుబాటు అవుతుందని రైతులన్నారు. ఎమ్మెల్యే సునీత వెంటనే మార్కెటింగ్, ఉద్యానశాఖ అధికారులతో మాట్లాడారు. ధరలు ఎందుకు తగ్గాయని ఆరా తీశారు. నాందేడ్, నాగపూర్, తెలంగాణ, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు ఉత్తర భరతదేశంలో దిగుబడి ఎక్కువ రావడంతో ఎగుమతి లేక ఇక్కడ ధరలు తగ్గాయని అధికారులు తెలిపారు. ప్రతి ఏటా ఈ సమయానికి పంట దిగుబడి ఉండదని, ఈ సంవత్సరం ఇంకా దిగుబడి ఉండడంతో మార్కెట్ ఎగుమతి లేక ధరలు పడిపోతున్నాయన్నారు. దీని వలన రైతులకు నష్టం ఉంటుందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం రైతుల నుంచి టమోటాను కొనుగోలు చేస్తుందని అన్నారు. అనంతపురం జిల్లా నుండి ప్రభుత్వం టమోటాను కొనుగోలు చేసి విజయవాడ రైతు బజార్లకు సరఫరా చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం(ఎంఐఎస్)లో నాఫెడ్, ఎన్సీసీఎఫ్ ద్వారా రాష్ట్రంలో ఉన్న టమోటాను అన్ని ఆపరేషనల్ ఖర్చులను వారే భరించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు. దీని వల్ల కిలో టమోటా ధర సుమారు రూ.10 నుంచి రూ.15ల వరకు రైతులకు అందుతుందన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా ఈ టమోటాలను పంపి రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా అన్ని రకాల చర్యలు కూడా తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే నడుస్తున్న ఈ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.





## రైతుబడి-అగ్రి షోకు తరలిరండి

రాప్తాడు మండల కేంద్రంలో నేటి నుంచి రెండు రోజుల పాటు జరగనున్న రైతుబడి అగ్రిషో కార్యక్రమానికి తరలిరావాలని జిల్లా రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లాలో అత్యాధునిక వ్యవసాయ సమాచారంతో రైతుబడి ఆధ్వర్యంలో అతి పెద్ద వ్యవసాయ ప్రదర్శన రైతుబడి అగ్రి షో ఏర్పాటు చేశారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు రాప్తాడు వద్ద ఈ కార్యక్రమం జరుగనుంది. సుమారు 300 కంపెనీలు, 1000కి పైగా నూతన వ్యవసాయ అంశాలు వివరించేందుకు ఈ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్నాయి. ఉమ్మడి అనంతపురంతోపాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి వేల సంఖ్యలో రైతులు హాజరయ్యే విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం రోజు ఎమ్మెల్యే పరిటాల సునీత పరిశీలించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులకు, అధికారులకు, కంపెనీల ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. వీలనైంత ఎక్కువ మంది రైతులు ఈ కార్యక్రమానికి వచ్చేలా చూసుకోవాలన్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పరికరాలు, డ్రోన్ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, మెక్కలు, నానో టెక్నాలజీ, శాటిలైట్ సాయిల్ టెస్టింగ్, ఆటో స్టార్టర్, ఫెన్సింగ్, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలు పాల్గొంటున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, పట్టు పురుగుల, మేకలు-గొర్రల పెంపకం వంటి ఇతర అంశాల గురించి కూడా సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం..

## రామాలయానికి రూ. లక్షన్నర విరాళం అందజేత

కడప, (చైతన్యరథం): నగరం 44వ డివిజన్ బాలాజీ నగర్‌లోని శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ నవగ్రహ శిఖర ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆలయాన్ని సందర్శించారు. ఎన్నికల సమయంలో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని మాట ఇచ్చారు. గుడి నిర్మాణం కోసం 1,50,000 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ ఇంచార్జ్ పటాన్ ఖాజా పీర్, బూత్ ఇంచార్జ్ శ్రీకాంత్, నాయకులు పుత్తా వెంకట సుబ్బారెడ్డి, జాకీర్, జావీద్, మన్సూర్ అలీ, తిరుమలేష్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యుడు కంబగిరి, నరసింహులు, చిన్న గంగన్న తదితరులు పాల్గొన్నారు.



# అభాగ్యులకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం

## ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం, (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్య చికిత్సలకు ఇబ్బంది పడుతున్న అభాగ్యులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఇరువురికి ఆర్థిక సహాయమును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మెదడు కనితి సమస్యతో బాధపడుతున్న అనంతపురం జిల్లా శారద నగర కు చెందిన మండల అభిషేక్ కుమార్ చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ .2, 50,000 రూపాయలను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. మండల అభిషేక్ కుమార్ ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అభిషేక్ కుమార్ బెంగళూరులోని ఫోర్టిస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా పొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన సగలి అశోక్ రెడ్డి కాలేయ సమస్యతో బాధపడుతూ ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వారికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.10 లక్షలు రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా అశోక రెడ్డి కుటుంబమునకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఈ సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అశోక రెడ్డి హైదరాబాదులోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆరోగ్యం సరిగా లేని వారికి, అత్యవసరమైన చికిత్సలకు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటూ, వైద్య చికిత్సలకు నిధులను విడుదల చేస్తూ, కుటుంబ సభ్యులకు తోడునీడుగా ఉంటామని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బీవీ నివాసంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. గుర్రె శ్రీనివాస రెడ్డికి, రూ. 86000లు బి గౌరికి రూ. 20, 000 బోడ అన్నపూర్ణకు రూ. 50, 000 – మిలిటరీ కాలనీ, ముల్లా రజకు రూ. 13, 6092 కె చిన్న వెంకటప్పకు రూ. 1, 57, 537లు, శివపురం శ్యామలకు రూ. 2, 20, 958, చాకలి సాయి కుమార్‌కు రూ. 4, 566లు, వడ్డే వెంకటేశులుకు రూ. 124253 కమర్తి వీరేశప్పకు రూ. 37,983లు, వల్లపాటి చంద్రమోహన్ రెడ్డికి రూ. 2, 57,293, గుడిసె జయలక్ష్మికి రూ. 37292లు ఈడిగ పెద్ద ఈరన్నకు రూ. 68002లు, చాకలి చైతన్యకు రూ. 109141, గొల్ల తాయమ్మ కు రూ. 65, 000లు, బోయ మల్లమ్మకు రూ.1, 40, 343, కుమ్మరి రంగస్వామికి రూ.82006, బోయ సోమలింగమ్మకు రూ. 20, 000, విశ్వబ్రాహ్మణ లలితమ్మకు, రూ.1, 75, 000లు చొప్పున చెక్కులు అందజేశారు.



## సౌకర్యాలు కల్పించండి

**మునిసిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే చరితారెడ్డి ఆదేశం**



పాణ్యం, (చైతన్యరథం): పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి శుక్రవారం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్లూరు అర్బన్ 19వ వార్డు జోహారాపురం రోడ్డు లక్ష్మీటౌన్ షిప్ లోని 50 లక్షల విలువైన డ్రైనేజీ కాలువల నిర్మాణం భూమి పూజ చేశారు. రామ్ ప్రియ నగర్ లోని మున్సిపల్ పార్క్ ప్రీ క్యాస్ట్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, వెంకటాద్రి నగర్‌లోని సీసీ డ్రైయిన్, కల్వర్టు నిర్మాణానికి రూ. 10 లక్షలు, మొత్తం 65 లక్షల విలువైన పనులకు భూమి పూజ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని కాలనీలలో పర్యటించి మౌలిక సదుపాయాలు వసతులు కల్పించాలని కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

## ఆగిన పనులు సాగించండి

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

రాయదుర్గం, (చైతన్యరథం): బైరవాని తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తరలింపులో భాగంగా బీటీపీ కాలువ కోసం ఇంకా సేకరించాల్సిన భూమి, ఆగిన పనులు తిరిగి ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కలెక్టరును కోరారు. భూములు ఇచ్చిన రైతులకు అందాల్సిన పరిహారం కూడా వీలైనంత త్వరగా ఇచ్చేలా చూడాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు.



# మోదీ నాకు పెద్దన్నలాంటి వారు

**- భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే**



న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు పెద్దన్న వంటి వారని భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన 'సోల్' లీడర్షిప్ కాన్క్లేవ్‌లో పాల్గొన్న షెరింగ్ తోబ్గే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొత్తలో నాయకత్వం గురించి ఏమీ తెలిసేది కాదని.. అందుకు తాను అర్హుడిని కాదని అనుకునేవాడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ పర్యటనకు ఓ విద్యార్థిగా వచ్చానని అన్నారు. దీనిద్వారా ప్రపంచంలోనే గొప్ప నేతగా పేరొందిన నరేంద్రమోదీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకొనే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తంచేశారు. ఇది తనకు దొరికిన గొప్ప సదావకాశమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞత, ధైర్యం, ముందుచూపుతో కేవలం పదేళ్లలో భారతదేశాన్ని ప్రగతిపథంలో నడిపించారన్నారు. ప్రస్తుతం ప్రపంచదేశాలు భారత్ వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. నాయకత్వం అనేది కేవలం బిరుదుల్లో ఉండదని.. వారు చూసే దృష్టికోణంలో ఉంటుందని అన్నారు. చరిత్ర కూడా ఇదే చెబుతోందని అన్నారు. ప్రపంచంలో గొప్ప నాయకులుగా పేరుపొందిన వారు కేవలం ఒక సంస్థకు లేదా దేశానికి మాత్రమే నాయకత్వం వహించలేదని.. ఓ విప్లవం, అభివృద్ధికి నాయకత్వం వహించారని అన్నారు. సరైన నాయకులు తమ దేశాన్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకువెళ్లగలరని.. అటువంటి నాయకుడే ప్రధాని మోదీ అని ప్రశంసలు కురిపించారు.

# 27న ఢిల్లీలో డీఎన్‌పీఏ మూడో సదస్సు




న్యూఢిల్లీ: భారత్‌లోని ప్రముఖ న్యూస్ పబ్లిషర్లతో ఏర్పాటైన డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ ( డీఎన్‌పీఏ) మూడో సదస్సు ఢిల్లీ వేదికగా ఈ నెల 27న జరగనుంది. అన్ని రంగాల్లోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దూసుకొస్తున్న వేళ.. ఇదే థీమ్‌తో కాన్క్లేవ్ నిర్వహించనున్నారు. 'ఏఐ యుగంలో మీడియా రూపాంతరం' అనే అంశంపై ఇందులో చర్చించనున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే మేధావులు ఒక్కచోట చేరి డిజిటల్ న్యూస్ మీడియా భవిష్యత్తు, కొత్త అవకాశాలు, ఏఐ నుంచి ఎదురయ్యే సవాళ్లు వంటి అంశాలపై చర్చించనున్నారు.

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. యూరోపియన్ పార్లమెంట్ సభ్యుడు, ఏఐ వర్కింగ్ గ్రూప్ కో చైర్మన్ మైఖేల్ మెక్నమారా, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్యదర్శి ఎస్.కృష్ణన్, సమాచార ప్రసారాల శాఖ సంజయ్ జాజు సహా పలువురు ప్రముఖులు ఈ కాన్ క్లేవ్లో పాల్గొనున్నారు. డీఎన్‌పీఏలో దేశంలోనే టాప్ 20 ప్రింట్, టీవీ మీడియా హౌస్‌లు భాగస్వాములుగా ఉన్నాయి. ఈనాడు, న్యూస్ 18, ఇండియా టుడే, దైనిక్ భాస్కర్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందుస్థాన్ టైమ్స్, ఏబీపీ, మలయాళ మనోరమ వంటి సంస్థలు ఈ అసోసియేషన్లో సభ్యులు.

# అన్ని రంగాల్లో విజనరీ నేతలు రావాలి

**- 'సోల్' సదస్సులో ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ: వివిధ రంగాల్లో మార్పు తెచ్చే విజనరీ నేతలు తయారు కావాలని, స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్ (ఎస్ఓయూఎల్-సోల్) ఇందుకు ఎంతో దోహదపడుతుందని తాను ఆశిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో శుక్రవారం జరిగిన 'సోల్' లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూ, వికసిత్ భారత్ (అభివృద్ధి భారతం) జర్నీలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూషన్ ప్రారంభించడం ఒక మైలురాయి అవుతుందన్నారు. జాతి నిర్మాణంలో పౌరుల అభివృద్ధి కీలకం. మనకు ప్రతి రంగంలోనూ ఉన్నత స్థాయి నాయకులు కావాలి. ఆ దిశగా మన ప్రయాణంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ కీలకమైన ముందడుగు అవుతుందని మోదీ అన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ (జీఐఎఫ్‌టీ) సిటీ సమీపంలో సోల్ కొత్త క్యాంపస్ త్వరలోనే ప్రారంభమవుతుందని, ఆర్కిటెక్చరల్ అచీవ్‌మెంట్ లో ఇదొక బెంచ్‌మార్క్ అవుతుందని అన్నారు. ఇందుకు సంబంధించిన మోడల్, ప్లాన్‌ను తనకు చైర్మన్ చూపించారని చెప్పారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా అన్ని రంగాలోనూ విజనరీ నాయకత్వం అవసరం ఉందని మోదీ చెప్పారు. యువ నేతలతోనే ఇండియాలో మార్పు సాధ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ప్రధాని గుర్తు చేశారు. వందమంది శక్తివంతులైన యువతీయువకులను తనకు ఇస్తే ఇండియాను మార్చి చూపిస్తానని ఆయన చెప్పేవారని, సరైన నాయకులతో ఇండియా గ్లోబల్ లీడర్‌గా కూడా నిలుస్తుందని తాను బలంగా నమ్ముతానని ప్రధాని చెప్పారు.

ఇండియా అభివృద్ధి గురించి మోదీ వివరిస్తూ 21వ శతాబ్దిలో వికసిత్ భారత్ కోసం నేడు భారతీయులందరూ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ప్రతి రంగంలోనూ ఉత్తమ నాయకత్వం అవసరమని, అది కేవలం రాజకీయాలకే పరిమితం కారాదని అన్నారు. వాణిజ్యం, సైన్స్, టెక్నాలజీ, గవర్నెన్స్‌లోనూ అత్యున్నత నాయకత్వం అవసరమని చెప్పారు. ది స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ రేపటి నేతలను రూపొందిస్తుందనే నమ్మకం తనకుందని, ఇందులో కొందరు రాజకీయాల్లోనూ కీలకం కావచ్చని అన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి సాధించింది అంటే సహజంగా అందులోని సహజవనరుల పాత్ర కీలకంగా ఉంటుంది. అంతకంటే ఎక్కువగా మానవవనరుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. గుజరాత్ ప్రగతిని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, గుజరాత్, మహారాష్ట్ర విడిపోయినప్పుడు గుజరాత్ ఎలాంటి వనరులు లేకుండా ఎలా అభివృద్ధి చెందుతుందనే ఆందోళన వ్యక్తమయిందని చెప్పారు. గుజరాత్‌లో బొగ్గు లేదు, కీలకమైన సహజవనరులు లేవు, నీళ్లు లేవు, కేవలం ఎడారి, పాకిస్థాన్ సరిహద్దు అని చెప్పేవారని గుర్తు చేశారు. అయితే ఆ రాష్ట్రంలో ఉన్న నాయకుల కారణంగా గుజరాత్ మంచి అభివృద్ధి సాధించిందని, ఎకనామిక్ పవర్‌హౌస్‌గా నిలిచిందని అన్నారు.




# అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం

**- యూఎస్ఎయిడ్‌పై భారత్ ఆందోళన**



న్యూఢిల్లీ: భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ యూఎస్ఎయిడ్ కార్యక్రమం కింద రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారంపై తాజాగా భారత ప్రభుత్వం స్పందించింది. ఓటింగ్‌ను పెంచడం ద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్ ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. వారంవారం జరిపే మీడియా సమావేశంలో జైశ్వాల్ శుక్రవారం మాట్లాడుతూ దీనిపై సంబంధిత విభాగాలు దృష్టి సారించాయని వెల్లడించారు. యూఎస్ కార్యకలాపాలు, నిధులకు సంబంధించి అమెరికా ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించిన సమాచారాన్ని చూశాం. అవి తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళనలకు దారితీశాయి. ఈ దశలో దీనిపై బహిరంగంగా మాట్లాడటం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తామని రణ్ ధీర్ జైశ్వాల్ తెలిపారు.

**ఎర్డోగాన్ వ్యాఖ్యలపై అభ్యంతరం**

జమ్మూకశ్మీర్‌కు సంబంధించి పాకిస్థాన్ పర్యటనలో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన తెలియజేసిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పన్నారు. పాక్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా ఎర్డోగాన్ కాశ్మీర్ అంశంపై మాట్లాడారు. కాశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలన్నారు. కాశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు.

**పదో తరగతి పరీక్షల్లో చీటింగ్‌పై వివాదం..**

# తుపాకులతో కాల్పులకు దిగిన విద్యార్థులు

**- ఒకరి మృతి, బాధిత విద్యార్థి కుటుంబసభ్యుల ఆందోళన**

**- బీహార్‌లోని సాసారామ్‌లో ఉద్రిక్తత**

సాసారామ్: పదో తరగతి పరీక్షల్లో చీటింగ్ జరిగిందంటూ వచ్చిన ఆరోపణలు విద్యార్థుల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీశాయి. దీంతో రెచ్చిపోయిన విద్యార్థులు ఏకంగా తుపాకులతో కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులకు గాయాలు కాగా.. అందులో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు.

బీహార్లోని రోహ్‌తాస్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. సాసారామ్ పట్టణంలో నిర్వహించిన పదోతరగతి పరీక్షల్లో చీటింగ్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. వీటికి సంబంధించి గత బుధవారం విద్యార్థుల మధ్య వివాదం చోటుచేసుకుంది. మరుసటి రోజు గురువారం గ్రూపులుగా విడిపోయిన విద్యార్థులు భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో ముగ్గురు విద్యార్థులకు గాయాలు కాగా, ఒకరు మృతి చెందారు. దీంతో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత విద్యార్థి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మృతదేహంతో శుక్రవారం జాతీయ రహదారిపై ఆందోళనకు దిగటంతో సాసారామ్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దీంతో భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. అటు విద్యార్థులు చికిత్స పొందుతున్న స్థానిక మెడికల్ కాలేజ్ ఆసుపత్రి వద్ద కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏ భాషనూ బలవంతంగా రుద్దటం లేదు

**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఏ భాషను బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. విదేశీ భాషపై అతిగా ఆధారపడటం వల్ల భాషాపరమైన మూలాలను తెలుసుకోకుండా విద్యార్థులకు పరిమితులు విధించినట్లవుతుందన్నారు. జాతీయ విద్యావిధానం ద్వారా ఈ పరిస్థితిని సరిచేసే ప్రయత్నం జరుగుతోందని మంత్రి ఎక్స్ వేదికగా వెల్లడించారు. తమిళ భాష శాశ్వతమని గతంలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించిన మంత్రి.. తమిళ సంస్కృతి, భాషను విశ్వవ్యాప్తం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యను రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. త్రిభాషా విధానం వద్దంటూ ప్రధాని మోదీకి గురువారం తమిళనాడు సీఎం స్టాలిన్ లేఖ రాసిన నేపథ్యంలో కేంద్రమంత్రి నుంచి ఈ స్పందన వచ్చింది.

సమగ్రశిక్షా పథకం కింద తమిళనాడు రాష్ట్రానికి రూ.2.152 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రధాని నరేంద్రమోదీని కోరుతూ ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ రాశారు. జాతీయ విద్యా విధానం-2020ని పూర్తిగా అమలు చేసి త్రిభాషా విధానాన్ని ఆమోదించే వరకు తమిళనాడుకు సమగ్ర శిక్షా పథకం కింద నిధులు మంజూరు చేయబోమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ఇటీవల వెల్లడించడంపై ఆ లేఖలో స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోని విద్యార్థులు, రాజకీయ పార్టీలు, ప్రజల మధ్య ఆవేదన, ఆక్రోశం కలిగించిందని తెలిపారు. సమగ్ర శిక్షా పథకం కింద నిధులు మంజూరు చేయకపోతే ఉపాధ్యాయులకు వేతనం, విద్యార్థులకు సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు దెబ్బతింటాయన్నారు. 2024-25వ ఏడాదికి రాష్ట్రానికి అందాల్సిన రూ.2,152 కోట్లను వెంటనే మంజూరు చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు.

# నా దెబ్బకు బ్రిక్స్ దేశాలు చెల్లాచెదురు

## - అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్




తన దెబ్బకు బ్రిక్స్ దేశాల కూటమి దిక్కుతోచని స్థితిలో పడిందని అమెరికా అధ్యక్షుడు దొనాల్డ్ ట్రంప్ అన్నారు. నిరంతరం బ్రిక్స్ కూటమి పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేసే డొనాల్డ్ ట్రంప్ .. తాజాగా అదే తరహాలో మాట్లాడారు. సుంకాలు విధిస్తామనగానే 'బ్రిక్స్' చెల్లాచెదురైందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకొస్తే బ్రిక్స్ పై 150 శాతం సుంకాలు విధిస్తానని నేను చెప్పగానే అందులోని దేశాలు పరస్పరం దూరం జరిగాయి.. తర్వాత ఆ కూటమి మాటే వినిపించడం లేదని విమర్శించారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యూఏఈ.. బ్రిక్స్‌లో సభ్య దేశాలు.

యూఎస్ డాలర్‌ను పక్కనపెడితే ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇప్పటికే ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. డాలర్‌కు బదులుగా బ్రిక్స్ దేశాలు మరో కరెన్సీని సృష్టించలేవన్నారు. ఒకవేళ వారు డాలర్‌ను వదులుకుంటే అద్భుతమైన యూఎస్ ఎకానమీలో అమ్మకాలకు గుడ్‌బై చెప్పి.. ఆయా దేశాలు ఆర్థిక ప్రయోజనం పొందడానికి మరో దేశాన్ని వెతుక్కోక తప్పదని ట్రంప్ స్పష్టం చేశారు. శక్తిమంతమైన అమెరికా డాలర్‌కు బదులుగా బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందిస్తే ఆయా దేశాల దిగుమతులపై 100 శాతం సుంకం విధిస్తామని, అమెరికాతో వాణిజ్యాన్ని వదులుకోవాల్సి ఉంటుందని గతంలో ట్రంప్ హెచ్చరించారు.

గత అక్టోబరులో రష్యాలోని కజాన్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బ్రిక్స్ దేశాలు ఉమ్మడిగా కరెన్సీ రూపొందించడంపై దృష్టిపెట్టాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పిలుపునిచ్చారు.

పెట్టుబడుల ప్రాజెక్టులకు ఆర్థిక వనరులు సమకూర్చడానికి ఆయా దేశాలు డిజిటల్ కరెన్సీని వాడుకోవాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం కూటమిలోని దేశాల్లో డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యా పని చేస్తోందన్నారు. సభ్య దేశాలు కొత్త ఆర్థిక సాధనాలను వినియోగించుకోవాలని పుతిన్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నామన్నారు.

# సంక్లిష్టంగా ప్రపంచ రాజకీయ పరిస్థితి

## - జీ 20 సమావేశంలో విదేశాంగ మంత్రి జై శంకర్

ఏ కోణంలో చూసినా ప్రపంచ రాజకీయ పరిస్థితి సంక్లిష్టంగానే ఉందని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. రాబోయే కాలంలో కృత్రిమ మేధ, ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, డ్రోన్లు, గ్రీన్ హైడ్రోజన్ వంటి అంశాల్లో భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం కచ్చితంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సంఘర్షణ పరిస్థితులు, ఆర్థిక ఒత్తిళ్లు, ఆహార భద్రత, కొవిడ్ మహమ్మారి సవాళ్లు, వాతావరణ ఆందోళనలను ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్నాయన్నారు. మన ఆసక్తులు, సంస్కృతులు, దృక్పథాల వైవిధ్యాన్ని జీ 20 ప్రతిబింబిస్తుందన్నారు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న విదేశాంగ మంత్రి జై శంకర్ జీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సమస్యలను ఎదుర్కోవడంలో, ప్రపంచ దేశాల ఎజెండాను ముందుకు తీసుకువెళ్లడంలో జీ20 కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సమాఖ్యను కాపాడుకోవడం ప్రపంచ దేశాల తక్షణ కర్తవ్యమని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు వివాదాలుగా




మారి విచ్ఛిన్నానికి దారితీయకూడదని పేర్కొన్నారు.

**ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకం..**

పశ్చిమాసియా ఘర్షణలు, సముద్ర భద్రత, ఉక్రెయిన్ వివాదం, ఇండో-పసిఫిక్, యూఎన్ సంస్కరణలపై భారతదేశ వైఖరిని జైశంకర్ తెలిపారు. గాజా కాల్పుల విరమణ, బందీల విడుదల ను తమ దేశం స్వాగతిస్తోందని అన్నారు. భారత్ ఎప్పుడూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించ దని.. మానవతా సహాయానికి మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఘర్షణలు నెలకొంటున్న ఆయా ప్రాంతాల్లో శాంతి, సుస్థిరత నెలకొనడం ప్రపంచ దేశాలకు చాలా అవసరమని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు ఒకదానికి ఒకటి సహాయ, సహకారాలు అందించుకోవాలని.. అంతర్జాతీయ చట్టం ప్రకారం కుదుర్చుకున్న ఒప్పందాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. రష్యా-ఉక్రెయిన్ వివాదంపై జైశంకర్ మాట్లాడుతూ.. యుద్ధం నివారించడానికి ఇరుదేశాల అధినేతలు చర్చల్లో పాల్గొనాలని భారత్ చాలాకాలంగా సూచిస్తోందని అన్నారు. భారత్ యుద్ధాన్ని ప్రోత్సహించదని.. దౌత్యాన్ని సమర్థిస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్యకు త్వరలో ముగింపు పలకాలని కోరుతున్నట్లు తెలిపారు.

# ఉక్రెయిన్ అధ్యక్షుడి తీరుతో విసిగిపోతున్న ట్రంప్

## - ఆమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీరుతో తమ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విసిగిపోతున్నారని ఆమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్ అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడానికి సౌదీ అరేబియాలో రష్యాతో జరిగిన చర్చల్లో అమెరికా పాల్గొన్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్ భాగస్వామ్యం లేకుండా ఆ రెండు దేశాల విదేశాంగ మంత్రులు తొలివిడత సమాలోచనలు జరిపారు. ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిల్ సల్మాన్ ఈ చర్చల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ఈ విషయంపై యూఎస్ జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్ మాట్లాడుతూ.. జెలెన్‌స్కీ తీరుతో ట్రంప్ విసిగిపోతున్నారని తెలిపారు. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని ముగించాలని ట్రంప్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా శాంతిస్థాపన కోసం వచ్చిన ఈ అవకాశాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వినియోగించుకోవాలని అనుకోవట్లేదన్నారు. ఈ చర్చల్లో ఉక్రెయిన్‌ను పక్కనపెట్టారన్న ప్రచారాన్ని వాల్ట్ కొట్టిపడేశారు. జెలెన్‌స్కీ చర్చలకు రాకపోవడంతో ట్రంప్ నిరాశ చెందారని వాల్ట్ పేర్కొన్నారు. త్వరలోనే ఆయన దారికొస్తాడని అనుకుంటున్నానని వ్యాఖ్యానించారు. యుక్రెయిన్ యుద్ధంతో పాటు నాటో కూటమికి అధిక మొత్తంలో నిధులు కేటాయించడం వల్ల అమెరికాపై ఆర్థిక భారం అధికమవుతోందన్నారు. యుద్ధం విషయంలో తాను రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలతో మాట్లాడానని.. ట్రంప్ మాత్రమే ఇరుదేశాల చర్చలను ఒక్కతాటి పైకి తీసుకురాగలుగుతారన్న అభిప్రాయాన్ని వారిద్దరూ వ్యక్తంచేశారని వాల్ట్ పేర్కొన్నారు. సౌదీలో చర్చల అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ జెలెన్‌స్కీపై మండిపడ్డారు. రష్యా తమ భూభాగాన్ని ఆక్రమించిందనే ఉక్రెయిన్ వాదనను తప్పుబట్టారు. కాస్త భూమితో పోయేదాన్ని జెలెన్‌స్కీ యుద్ధం వరకూ తీసుకొచ్చారని నిందించారు. ఇప్పుడు ఎక్కువ భూమి సహా పెద్దసంఖ్యలో ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వచ్చిందన్నారు. యుద్ధానికి ఉక్రెయినే కారణమని, పోరు మొదలుకావడానికి ముందే సంధి చేసుకొని ఉండాల్సిందని అన్నారు. మూడేళ్లుగా ఆ పనిని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడు తప్పుడు సమాచారం అనే బుడగలో చిక్కుకున్నారని విమర్శించారు.

# ఇజ్రాయెల్ బస్సుల్లో వరుస పేలుళ్లు



ఇజ్రాయెల్‌లో వరుస పేలుళ్లు సంభవించాయి. బాట్‌యామ్ నగరంలో మూడు బస్సుల్లో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం బాట్‌యామ్‌లోని వివిధ ప్రదేశాల్లో ఈ పేలుళ్లు జరిగాయి. సమాచారం అందిన వెంటనే బాంబు నిర్వీర్య విభాగం అధికారులు ఆ ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఇక, ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్థానిక అధికారులు ధ్రువీకరించారు. అనుమానితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలాఉండగా.. పాలస్తీనా ఉగ్రవాద సంస్థలే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి కాట్జ్ అనుమానం వ్యక్తంచేశారు. గతంలో వెస్ట్‌బ్యాంక్‌లో కనుగొన్న పదార్థాలు.. తాజా పేలుడు పరికరాలు ఒకేలా ఉన్నాయని టెల్‌అవీవ్ పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అత్యవసర భద్రతా సమావేశానికి ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పిలుపునిచ్చినట్లు వెల్లడించింది.

**ఆ మృతదేహం ఇజ్రాయెల్ మహిళది కాదు..**

గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ చెరలో చనిపోయిన నలుగురు ఇజ్రాయెలీల మృతదేహాలను ఇజ్రాయెల్‌కు హమాస్ అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ సంస్థ అప్పగించిన ఒక మృతదేహం తమ దేశానికి చెందిన మహిళది కాదని ఇజ్రాయెల్ పేర్కొంది. హమాస్ సంస్థ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆరోపణలు చేసింది. ఖాన్‌యుస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో షిర్ బిబాస్.. ఆమె ఇద్దరు కుమారులు ఎరియల్, కఫేర్‌లతో పాటు ఇంకొకరి మృతదేహాన్ని గురువారం రెడ్ క్రాస్ స్వాధీనం చేసుకుంది. అంతకుముందు ఈ శవపేటికలను హమాస్ ప్రదర్శనకు పెట్టింది. దీన్ని ఇజ్రాయెల్‌తో సహా పలు దేశాలు ఖండించాయి. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్ లోని కిబుట్జ్ నీరోజ్ ప్రాంతం నుంచి హమాస్ సంస్థ వీరిని అపహరించింది. అయితే ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఈ నలుగురు మరణించినట్లు హమాస్ పేర్కొంది.

# చైనాలో మరో కొత్త వైరస్ గుర్తింపు



చైనాలో కొవిడ్ మాదిరిగా ఉన్న కొత్త వైరస్‌ను పరిశోధకులు గుర్తించారు. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే ముప్పు ఉన్నట్లు భావిస్తున్నారు. గబ్బిలాల్లో గుర్తించిన ఈ కొత్త వైరస్‌ను 'హెచ్‌కేయూ5 కోవ్-2'గా పేర్కొన్నారు. ఇది కొవిడ్ 19కి కారణమైన SARS-Cov-2ను పోలి ఉన్నట్లు పరిశోధనల్లో గుర్తించినట్లు హాంకాంగ్‌కు చెందిన 'సౌత్‌చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక తన కథనంలో పేర్కొంది. గబ్బిలాల్లో కరోనా వైరస్‌లపై విస్తృత పరిశోధనలు చేసి 'బ్యాట్ ఉమెన్'గా పేరొందిన ప్రఖ్యాత వైరాలజిస్టు షీ ఝెంగ్‌లీ ఈ పరిశోధనా బృందానికి సారథ్యం వహించారు. ఇందులో గాంఘ్జౌ లేబోరేటరీ, గాంఘ్జౌ అకాడమీ ఆఫ్ సైన్సెస్, వుహాన్ విశ్వవిద్యాలయంతో పాటు వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి చెందిన శాస్త్రవేత్తలు భాగస్వాములుగా ఉన్నారు. ఈ పరిశోధనకు సంబంధించిన పరిశోధనా పత్రాన్ని 'సెల్' జర్నల్‌లో సమీక్షకు ఉంచినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు.

ఈ వైరస్.. మెర్బెకోవైరస్‌తోపాటు ప్రాణాంతక మెర్స్- కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) ఉపరకానికి చెందినదిగా పరిశోధకులు గుర్తించారు. ఇది హెచ్‌కేయూ5 కరోనా వైరస్ సంతతికి చెందినదిగా పేర్కొన్నారు. ఈ వైరస్‌ను తొలుత హాంకాంగ్ లోని జపనీస్ పిపిస్ట్రెల్ రకం గబ్బిలాల్లో గుర్తించారు. తాజా పరిశోధన ప్రకారం.. హెచ్‌కేయూ5 కోవ్-2 నేరుగా లేదా మాధ్యమజీవుల ద్వారా మనుషులకు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ సామర్థ్యం కొవిడ్-19తో పోలిస్తే తక్కువేనని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# రఫ్ఫాడించిన రబడా..

## ఛాంపియన్స్ ట్రోఫీలో అఫ్ఘానిస్థాన్‌పై సౌతాఫ్రికా ఘన విజయం!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో సౌతాఫ్రికా శుభారంభం చేసింది. గ్రూప్-బీలో అఫ్ఘానిస్థాన్‌తో శుక్రవారం ఏక పక్షంగా సాగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 107 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ర్యాన్ రికెల్టన్ బ్యాట్‌తో.. కగిసో రబడా(3/36) బంతితో చెలరేగడంతో సౌతాఫ్రికా సునాయస విజయాన్నందుకుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 315 పరుగుల భారీ స్కోర్ చేసింది. ర్యాన్ రికెల్టన్(106 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 103) సెంచరీతో చెలరేగగా.. టెంబా బవుమా(76 బంతుల్లో 5 ఫోర్లతో 58), రాసీ వాన్ డెర్ డస్సెన్(46 బంతుల్లో3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52), ఎయిడెన్ మార్క్‌రమ్(36 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు.

అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ నబీ(2/51) రెండు వికెట్లు తీయగా.. ఫజలక్ ఫరూఖీ, అజ్మతుల్లా ఒమర్జాయ్ తలో వికెట్ తీసారు. అనంతరం అఫ్ఘానిస్థాన్ 43.3 ఓవర్లలో 208 పరుగులకు కుప్పకూలింది. కగిసో రబడా(3/36) మూడు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి(2/56), వియాన్ మల్డర్(2/36) రెండేసి వికెట్లు పడగొట్టారు. మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్ తలో వికెట్ తీసారు.

అఫ్ఘాన్ బ్యాటర్లలో రహ్మత్ షా(92 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 90) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. మిగతా బ్యాటర్లు ఎవరూ రాణించలేదు. రెహ్మానుల్లా గుర్బాజ్(10), ఇబ్రహీమ్ జద్రాన్(17), అతల్(16), హష్మతుల్లా షాహిది(0), అజ్మతుల్లా ఒమర్జాయ్(18), మహమ్మద్ నబీ(8), గుల్బాదిన్ నబీ(13), రషీద్ ఖాన్(18), నూర్ అహ్మద్(9) తీవ్రంగా నిరాశపరిచారు. ఓవైపు వికెట్లు పడుతున్నా రెహ్మత్ షా ఒంటరి పోరాటం చేశాడు.

అతని సూపర్ బ్యాటింగ్‌తోనే అఫ్ఘాన్ 208 పరుగులు చేయగలిగింది. రెహ్మత్ షాకు మరో ఎండ్ సహకారం లభించలేదు. ఒక్క బ్యాటర్ అండగా నిలిచినా.. సెంచరీ పూర్తి చేసుకోవడంతో పాటు లక్ష్యాన్ని దగ్గరగా తీసుకువెళ్లేవాడు. అతనే ఆఖరి వికెట్‌గా ఔటవ్వడం విశేషం. ఈ గెలుపుతో సౌతాఫ్రికా గ్రూప్-బీ టాపర్‌గా నిలిచింది. భారీ విజయం ఆ జట్టు రన్‌రేట్‌ను మెరుగుపరిచింది. సౌతాఫ్రికా తమ తుదపరి మ్యాచ్‌ను ఫిబ్రవరి 25న ఆస్ట్రేలియాతో ఆడనుంది. ఫిబ్రవరి 26న అఫ్ఘానిస్థాన్‌తో ఇంగ్లండ్ తలపడనుంది.

## అందుకే కోహ్లీ తడబడుతున్నాడు: హర్భజన్ సింగ్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్పిన్ బౌలింగ్‌లో తడబడటానికి గల కారణాన్ని దిగ్గజ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తెలిపాడు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోవడం వల్లే స్పిన్ బౌలింగ్‌లో కోహ్లీ విఫలమవుతున్నాడని అభిప్రాయపడ్డాడు. అతను ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా స్వేచ్ఛగా స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలని సూచించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ(38 బంతుల్లో 22) లెఫ్టార్మ్ స్పిన్నర్ రిషద్ హొసేన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు.

అతని బౌలింగ్‌లో తీవ్రంగా తడబడిన కోహ్లీ.. 10 డాట్ బాల్స్ ఆడాడు. చివరకు ఒత్తిడిలో నిర్లక్ష్యపు షాట్ ఆడి క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. గత నాలుగేళ్లలో లెఫ్టార్మ్ స్పిన్నర్లకు కోహ్లీ ఔటవ్వడం ఇది 12వ సారి. టెస్ట్ క్రికెట్‌లో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌కు తడబడుతున్న కోహ్లీ.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్పిన్ బౌలింగ్ ఆడలేకపోతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తమ తదుపరి మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌కు ముందే కోహ్లీ తన స్పిన్ బలహీనతను అధిగమించాలని విరాట్ కోహ్లీకి హర్భజన్ సింగ్ సూచించాడు.

**ఆటను ఆస్వాదించాలి..**

అనవసర ఒత్తిడిని పక్కన పెట్టి ఆటను ఆస్వాదించాలన్నాడు. 'విరాట్ కోహ్లీ స్లోయర్ బౌలర్లు, లెగ్ స్పిన్నర్లతో కాస్త అసౌకర్యానికి గురవుతున్నాడు. లెగ్ స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు కోహ్లీ ప్రణాళికలు రచించాలి. ఫామ్‌లో లేనప్పుడు క్రీజులో సెట్ అయ్యేందుకు కాస్త సమయం పడుతోంది. విరాట్ కోహ్లీ విషయంలోనూ అదే జరుగుతోంది. క్రికెట్ ఓ గొప్ప గేమ్. ఎంత పెద్ద ఆటగాడైనా.. ఎంత పేరున్నా ఇక్కడ పనిచేయదు. ఆటగాళ్ల మదిలో ఉండే ఆలోచనలే ముందుకు నడిపిస్తాయి. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో.. క్రీజులో సెట్ అయ్యేందుకు ఎక్కువ సమయం తీసుకుంటున్నానే ఆలోచనతో కోహ్లీ స్టక్ అయ్యాడనిపించింది.

**కోహ్లీ నువ్వు ఓ లెజెండ్..**

అతను తన ఆటపై నమ్మకం ఉంచి ఆడాలి. అతను ఎవరికి నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. అతను ఇప్పటికే ఛాంపియన్ ప్లేయర్. ఈ రోజు రిటైర్ అయినా.. అతన్ని ఛాంపియన్ ప్లేయర్‌గా చూస్తారు. తన ఆటతో దేశానికి ఎన్నో విజయాలు అందించాడనే చెబుతారు. ఇప్పుడు అతను చేయాల్సింది ఆటను ఆస్వాదించడమే. మదిలో నుంచి అనవసర ఒత్తిడిని తీసేయాలి.

బంగ్లాతో మ్యాచ్‌లో ఫామ్ అందుకోవాలని, పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు రెడీ అవ్వాలనే ఆలోచన కోహ్లీ ఉన్నట్లు కనిపించింది. కానీ అలా జరగలేదు. చాలా స్లో ఇన్నింగ్స్ ఆడాడు. స్ట్రైక్ రొటేట్ చేయలేకపోయాడు. కానీ ఆస్ట్రేలియాలో కోహ్లీ లాఫ్టెడ్ కవర్ డ్రైవ్స్, స్వీప్ షాట్స్ ఆడటం మనం చూశాం.

**బలహీతనను అధిగమించాలి..**

అతను తనపై నమ్మకం పెంచుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటేనే కోహ్లీ ఫామ్ అందుకోగలడు. అతను పరుగులు చేయడం జట్టుకు అవసరం. తదుపరి మ్యాచ్ నుంచే కోహ్లీ పరుగులు చేయాలి. ఒకవేళ సెమీఫైనల్‌కు అఫ్గానిస్థాన్ వస్తే పరిస్థితి ఏంటి? అప్పుడు కోహ్లీ ముగ్గురు క్వాలిటీ స్పిన్నర్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి వీలైనంత త్వరగా కోహ్లీ ఈ బలహీనతను అధిగమించాలి. కోహ్లీ బ్యాటింగ్ చూసేందుకు అభిమానులంతా ఆసక్తిగా ఉన్నారు.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా తమ తదుపరి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. ఆదివారం ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

## 35 ఓవర్లలోనే మ్యాచ్ ముగిస్తారనుకున్నా: సెహ్వాగ్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌పై టమిండియా విజయం సాధించింది. 229 పరుగుల లక్ష్య ఛేదనను 46.3 ఓవర్లలో పూర్తి చేసి గెలిచింది. ఒకదశలో 144/4 స్కోరుతో భారత్ ఇబ్బందుల్లో పడేలా కనిపించింది. కానీ, శతక వీరుడు శుభమన్ గిల్, కేఎల్ రాహుల్ కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ సమయంలో ఏమైనా కంగారు పడ్డారా? అనే ప్రశ్నకు భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. టీమిండియా ఇంకాస్త ముందుగానే టార్గెట్‌ను ఛేదిస్తుందని భావించానని.. బంగ్లాపై ఏమాత్రం కంగారు పడలేదని వ్యాఖ్యానించాడు. అలా జరగడానికి అదేమైనా పాకిస్థాన్ జట్టా లేదా ఆస్ట్రేలియానా అని పేర్కొన్నాడు.

"భారత్ - బంగ్లాదేశ్ మ్యాచ్‌లో నేను ఏదశలోనూ టెన్షన్ పడలేదు. ఎందుకంటే అక్కడ ఉంది బంగ్లా. మీరు ఆ జట్టును నాతో పొగిడించుకోవాలనుకుంటున్నారా? అలా జరగాలంటే అది అద్భుతమైన టీమ్‌గా మారాలి. నేను క్రికెట్ ఆడినప్పుడే బంగ్లాను చూసి ఎప్పుడూ భయపడలేదు. అలాంటిది ఇప్పుడు అసలు కంగారే లేదు. అసాధారణ ప్రదర్శన చేయడానికి అదేమైనా పాకిస్థానా..? ఆస్ట్రేలియానా? మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లను కోల్పోయినా సరే ఇబ్బందే పడలేదు. అయితే, చాలా తేలికగా విజయం సాధించాల్సిన మ్యాచ్. నాలుగు ఓవర్లు మాత్రమే మిగిలి ఉండగా.. భారత్ గెలిచింది. రోహిత్, విరాట్, శ్రేయస్‌లో ఒకరు క్రీజ్‌లో ఉండుంటే భారత్ 35 ఓవర్లలోనే మ్యాచ్ ముగించేది" అని సెహ్వాగ్ తెలిపాడు.



**కోహ్లి ఛేజ్ మాస్టర్...**

"ప్రతి ఒక్కరి ఫేవరెట్, నాకు రోల్ మోడల్ సచిన్ తెందూల్కర్. అతడితో కలిసి మైదానంలో నడుస్తుంటే ఆ భావనే అద్భుతంగా ఉంటుంది. అడవిలోకి సింహంతో వెళ్తున్నట్లే ఉంటుంది. ప్రతి ఒక్కరి చూపు అతడిపైనే. అప్పుడు నేను నిశ్శబ్దంగా పరుగులు చేసేవాడిని. అయితే, ఛేజింగ్లో మాత్రం సచిన్, విరాట్‌లో ఎవరు అంటే మాత్రం నేను విరాట్‌వైపే మొగ్గు చూపిస్తా. 2011-12 నుంచి ఇప్పటి వరకు కోహ్లి చాలా మారిపోయాడు. అతడి ఫిట్‌నేస్, నిలకడ అద్భుతం. భారత్ కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లో ఆడాడు" అని సెహ్వాగ్ తెలిపాడు.

## ముంబై ఇండియన్స్ 2025 జెర్సీ విడుదల

ఐపీఎల్ 18వ షెడ్యూల్ ప్రకటించబడింది. కొన్ని ఫ్రాంచైజీలు రాబోయే సీజన్ కోసం తమ వ్యూహాన్ని రూపొందించడం ప్రారంభించాయి. ఇదిలా ఉండగా.. శుక్రవారం నాడు ఐపీఎల్ 2025 కోసం ముంబై ఇండియన్స్ తమ కొత్త జెర్సీని విడుదల చేసింది. దీంతో పాటు కెప్టెన్ హార్దిక్ పాండ్యా అభిమానులకు, జట్టు సభ్యులకు తన భావోద్వేగ సందేశాన్ని కూడా ఇచ్చాడు. పాండ్యా, కోర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలకవర్మలతో కలిసి ఫ్రాంచైజీ అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. 2025లో ముంబై ఇండియన్స్ సత్తా చాటుతుందన్నాడు. ముంబై ఇండియన్స్ వారసత్వాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే అవకాశం వచ్చిందని అన్నాడు. నీలం, బంగారు రంగులతో ఈ జట్టు గర్వంగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ఇది కేవలం జెర్సీ మాత్రమే కాదని.. ఇది మేము ఇచ్చిన వాగ్దానమంటూ హార్దిక్ సందేశం ఇచ్చాడు.

**ఆకర్షణీయంగా కొత్త జెర్సీ**

ముంబై ఇండియన్స్ కొత్త జెర్సీ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఎప్పటిలాగే ముంబై ఇండియన్స్ జెర్సీలో నీలం, బంగారు రంగులను నిలుపుకుంది. నీలం రంగు జట్టు నమ్మకం, ఆత్మవిశ్వాసం, అపారమైన సామర్థ్యాన్ని సూచిస్తుంది. బంగారు రంగు గర్వం, విజయం, శ్రేష్ఠతను సూచిస్తుంది. జెర్సీ ఛాతీకి కుడి వైపున స్పాన్సర్ లోగో కనిపిస్తుంది. ముంబై ఇండియన్స్ లోగో ఎడమ వైపున కనిపిస్తుంది. ఐపీఎల్ 2025 వేలానికి ముందు ముంబై ఇండియన్స్ 5 మంది ఆటగాళ్లను నిలుపుకుంది. ఇందులో జస్ప్రీత్ బుమ్రా, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్, తిలక్ వర్మ పేర్లు ఉన్నాయి. గత ఏడాది నవంబర్ లో జెడ్డాలో జరిగిన రెండు రోజుల మెగా వేలంలో ముంబై ఇండియన్స్ 18 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసి తన జట్టులో చేర్చుకుంది.

ముంబై ఇండియన్స్ మొదటి మ్యాచ్ ఈ జట్టుతోనే..



ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ రెండు జట్లు మార్చి 23న సీఎస్కే సొంత మైదానం చెపాక్ స్టేడియంలో తలపడతాయి.

చైతన్య రథం సినిమా

శనివారం 22 ఫిబ్రవరి 2025 | 17

# పవర్‌ఫుల్‌గా ‘భైరవం’ థీమ్ లిరికల్ సాంగ్



టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ మూవీ ‘భైరవం’ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్ట్ చేస్తుండగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకుల్లో పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేశాయి. ఇక ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి భైరవం థీమ్ సాంగ్ లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఈ ‘భైరవం’ థీమ్ సాంగ్‌లో తాండవం చేసినట్లుగా మనకు ఈ లిరికల్ వీడియోలో చూపెట్టారు. మహాశివరాత్రి పర్వదినం దగ్గర్లో ఉండటంతో ఈ పాటను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఇక ఈ పాటకు చైతన్య ప్రసాద్ లిరిక్స్ రాయగా, శ్రీచరణ్ పాకాల చక్కటి సంగీతం అందించాడు. శంకర్ మహదేవన్ ఈ పాటను అద్భుతంగా ఆలపించారు.

ఇక ఈ సినిమాలో అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై, జయసుధ, అజయ్, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె.రాధామోహన్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## బ్లో అప్



శ్రీలీల



# మాస్ ట్రీట్ చేస్తున్న ‘వీరమల్లు’ రెండో సాంగ్ ప్రోమో!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం “హరిహర వీరమల్లు” కోసం అందరికీ తెలిసిందే. అయితే ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ రీసెంట్ గానే రెండో సాంగ్ ని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. మరి దాని తాలూకా ప్రోమోని కూడా నేడు రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.

అయితే ఈ సాంగ్ పై ఇపుడు ఆ అవైటెడ్ ప్రోమో వచ్చేసింది. మరి ఈ సాంగ్ ని మేకర్స్ ఒక డ్యూయెట్ గా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.

అయితే ఈ సాంగ్ ప్రోమో మాత్రం డిఫరెంట్‌గా పవన్ పై మాస్ ట్రీట్ ఇచ్చే లిరిక్స్ తో ఉందని చెప్పాలి. మంగ్లీ వాయిస్ లో కీరవాణి బీట్స్ బాగున్నాయి. అలాగే అనసూయ ఈ సాంగ్ లో కనిపించడం విశేషం. ఇక ఈ ఫుల్ సాంగ్ అయితే ఈ ఫిబ్రవరి 24న పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇక అదెలా ఉంటుందో చూడాలి.

# అకట్టుకునే ఎమోషనల్ సీన్స్‌తో.. దండోరా ఫస్ట్ బీట్




నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం ‘కలర్ ఫోటో’.. బ్లాక్‌బస్టర్ మూవీ ‘బెదురులంక 2012’ చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం ‘దండోరా’. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ నుంచి మేకర్స్ ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్స్‌ను విడుదల చేశారు.

ఫస్ట్ బీట్ వీడియోను గమనిస్తే.. అగ్రవర్ణాలకు చెందిన అమ్మాయిలను ప్రేమించి పెళ్లి చేసుకున్నా.. అగ్రవర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కించారు. టెక్నాలజీ పరంగా ఎన్నో మలుపులు తీసుకుని ముందుకెళుతున్న నేటి సమాజంలో ఇప్పటికీ ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయా? అని ఫస్ట్ బీట్ వీడియోను గమనిస్తుంటే ఆశ్చర్యమిస్తోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, గ్యారీ బి.హెచ్ ఎడిటింగ్ అందిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.

# గెస్ట్ రోల్‌లో హరీష్ శంకర్



వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ కథానాయకుడు సుహాస్, మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్లో ఎంటర్టైన్మెంట్ అందిస్తూ అందరిని అలరించడానికి సిద్ధమయ్యాడు హీరో సుహాస్ ఓ భామ అయ్యో రామ అనే ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) కథానాయికగా పరిచయమవుతోంది. ఈ సినిమాను రామ్ గోధల తన తొలి ప్రయత్నంగా దర్శకత్వం చేస్తున్నారు,వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. కాగా ఈ చిత్రంలో ప్రముఖ మాస్ దర్శకుడు హరీష్ శంకర్ ఓ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. సినిమాలో ఆయన గెస్ట్ రోల్ అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ పాత్ర ఆయన చేస్తేనే బాగుంటుందని భావించిన మేకర్స్ హరీష్ శంకర్ను ఒప్పించి ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఇటీవల పూర్తిచేశారు. నిర్మాత మాట్లాడుతూ సుహాస్ కెరీర్‌కు మైలురాయిగా నిలిచే చిత్రంగా ఇది ఉంటుంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఓ బెస్ట్ క్వాలిటీ సినిమాను అందించబోతున్నాం. ఈ చిత్రంలో సున్నితమైన ప్రేమ భావోద్వేగాలతో పాటు అంతకు మించిన ఫన్ ఉంటుంది. ఈ చిత్రంలోని వినోదం ఆడియన్స్‌ను ఎంతో ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం వుంది. హరీష్ శంకర్ అడ్డగానే మా చిత్రంలో అతిథి పాత్రను చేసినందుకు ఆయన కృతజ్ఞతలు. ఈ వేసవిలో ఓ భామ అయ్యో రామ బెస్ట్ ఎంటర్ టైనర్ చిత్రంగా నిలుస్తుందనే నమ్మకం ఉంది అన్నారు.

అంతేకాకుండా, కథలో మరిన్ని అంశాలను అందించేందుకు సీనియర్ నటి అనితా హసనందిని, ప్రముఖ నటుడు అలి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక బృందం పనిచేస్తోంది మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ సంగీతాన్ని అందిస్తున్నారు. భవిన్ షా ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్ ను సమకూరుస్తున్నారు.

# కుర్రకారును కిక్ ఎక్కిస్తున్న శ్రీముఖి



యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. తెలుగులో టాప్ యాంకర్గా కొనసాగుతూ.. ఇండస్ట్రీలో మంచి పేరు దక్కించుకుంటుంది. తనదైన స్టైల్‌లో యాంకరింగ్ చేస్తూ తెలుగు ప్రేక్షకుల్ని తన మాట తీరుతో మంత్రముగ్ధుల్ని చేస్తుంటుంది. ఓ వైపు యాంకరింగ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లో నటిస్తుంది. మెగాస్టార్ చిరంజీవి, రామ్ పోతినేని వంటి సినిమాల్లో సైడ్ క్యారెక్టర్ రోల్స్‌లో నటిస్తూ జనాల్ని అలరిస్తుంది. సూపర్ సింగర్ 9 అనే పాటల కార్యక్రమానికి కూడా హోస్ట్‌గా వ్యవహరించింది.

ఈ బ్యూటీ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ కు సోదరిగా జులాయి సినిమాలో రాజిగా నటించి జనాల్ని మెప్పించింది. తర్వాత ప్రేమ ఇష్క్ కాదల్లో, నేను శైలజ, లైఫ్ ఇజ్ బ్యూటిఫుల్, ధనలక్ష్మి తలుపు తడితే నారా రోహిత్ సావిత్రిలో కీలక పాత్రలో నటించింది. అంతేకాకుండా శ్రీముఖి సత్య సరసన తన మొదటి తమిళ చలనచిత్రం ఎట్టుతిక్కుం మధాయనైలో కూడా నటించి.. తన సత్తా చాటింది.

ఇకపోతే ఈ బ్యూటీ తరచూ స్టన్నింగ్ ఫొటో షూట్ చేస్తూ.. ఆ పిక్స్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ట్రెడిషనల్ అండ్ మోడ్రన్ లుక్లో జనాల్ని ఫిదా చేస్తుంటుంది. తాజాగా శ్రీముఖి ఓ స్టైలిష్ ధరించి.. కాళ్లకు కాటుక, పెదాలకు ఎర్రటి లిపిస్టిక్ పెట్టుకుని.. మత్తెక్కించే కళ్లతో మంచి స్టిల్స్ ఇచ్చింది. ఈ పిక్స్ వీక్షించిన కుర్రాళ్లు తమదైన శైలిలో కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం శ్రీముఖి లేటెస్ట్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.